

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 07-12-2022 సంపుటి : 04 సంచిక :94 పేజీలు : 4 వెల : రూ 3-00


## 66 డిప్యూటీ కలెక్టర్ పోస్టులపై కసరత్తు!

### 198 మంది తహసీల్దార్ల పేర్లతో అడ్‌హక్ ప్యానల్ త్వరలో పదోన్నతుల కమిటీ సమావేశం

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 66 డిప్యూటీ కలెక్టర్ పోస్టుల నియామకంపై రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది.తమ శాఖలకు డిప్యూటీ కలెక్టర్ క్యాడర్ అధికారులు కావాలని వివిధ శాఖలు కోరడం, కొత్తగా 24 రెవెన్యూ డివిజన్ కేంద్రాలు ఏర్పాటవడంతో వారి అవసరం పెరిగింది.ఈ నేపథ్యంలో నెల కిందట ప్రభుత్వం రెవెన్యూ శాఖలో 66 కొత్త డిప్యూటీ కలెక్టర్ పోస్టులను మంజూరు చేసింది. ప్రస్తుతం పనిచేస్తున్న తహసీల్దార్లకు పదోన్నతులు ఇవ్వడం ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనుంది. ఇందుకోసం 2022-23 సంవత్సరం అడ్‌హక్ ప్యానల్‌ను సిద్ధం చేశారు. ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున 198 మందితో ప్యానల్‌ను రెడీ చేసి పరిశీలిస్తున్నారు. అంటే ఒక్కో పోస్టుకు ముగ్గురు తహసీల్దార్ల పేర్లను పరిశీలిస్తూ వారి పనితీరు, వారిపై ఉన్న కేసులు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు.ఇందుకు అవసరమైన సమాచారాన్ని ఇప్పటికే రెవెన్యూ శాఖ సేకరించింది. త్వరలో జరిగే డిపార్టుమెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) సమావేశంలో ఈ 198 మంది నుంచి 66 మందిని ఎంపిక చేయనున్నారు. డీపీసీ సమావేశం ఎప్పుడు జరుగుతుందా అని ప్యానల్‌లో ఉన్న అధికారులు ఎదురు చూస్తున్నారు. తహసీల్దార్ల పదోన్నతులు కావడంతో రెవెన్యూ శాఖ మొత్తంలో దీనిపై ఉత్కంఠ నెలకొంది.

## నా రాజకీయ జీవితంలో సీఎం జగన్‌లా ఆలోచించిన నాయకుడిని చూడలేదు: మంత్రి బొత్స

విజయవాడ: దేశ చరిత్రలోనే ఎన్నడూలేని విధంగా బీసీలకి న్యాయం చేసిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.నా రాజకీయ జీవితంలో సీఎం వైఎస్ జగన్‌లా బీసీల సంక్షేమానికి ఆలోచించిన నాయకుడిని చూడలేదని అన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో డిసెంబర్ 8న జరగనున్న జయహో బీసీ సభా ఏర్పాట్లని మంత్రులు బొత్స సత్యనారాయణ, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జోగి రమేష్, గుమ్మనూరి జయరాం, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, తలశిల రఘురాం తదితరులు పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ.. ఏలూరు బీసీ డిక్లరేషన్‌ని వంద శాతం అమలు చేశాం. నామినేటెడ్ పోస్టులలో 50 శాతం రిజర్వేషన్లంటే అసాధ్యమని నేను అన్నాను. అయితే సీఎం వైఎస్ జగన్ నామినేటెడ్ పోస్టులలో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకి రిజర్వేషన్లిచ్చి చరిత్ర సృష్టించారు. బీసీలకి న్యాయం చేసింది ఒక్క వైఎస్ జగన్ మాత్రమే. చంద్రబాబు బీసీలకి ఏం చేశారో చెప్పాలి. ఇస్త్రీ పెట్టెలు, తోపుడు బండ్లు ఇవ్వడమేనా బీసీల సంక్షేమం అంటూ ప్రశ్నించారు.'అమ్మ ఒడి, ఫీజు రీఎంబర్స్ మెంట్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలతో బీసీల జీవితమే మారిపోయింది. మేము చెప్పిందే చేస్తాం.. చేసేదే చెబుతాం. వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయాలతో బీసీలకి మార్కెట్ కమిటీల నుంచి రాజ్యసభ సభ్యుల వరకు పదవులు దక్కాయి. మంత్రులుగా మాకు అధికారం లేదని టీడీపీ వ్యాఖ్యలు మా బలహీనవర్గాలని అవమానించడమే. బలహీనవర్గాలకి అండగా నిలబడింది వైఎస్ జగన్ మాత్రమే. గడిచిన మూడున్నర ఏళ్లలో బీసీలకి జరిగిన మేలు ఈ సభ ద్వారా వివరిస్తాం. రాబోయే కాలంలోనూ బీసీలకి మరింత మేలు చేయడమే వైఎస్ జగన్ ఆలోచన' అని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.



## ప్రధాని మోదీ సూచన.. నీతి ఆయోగ్ సీఈవోతో చంద్రబాబు భేటీ

దిల్లీ: నీతి ఆయోగ్ సీఈవో పరమేశ్వరన్ అయ్యంతో తెదేపా అధినేత చంద్రబాబు భేటీ అయ్యారు. జీ-20 సదస్సు నిర్వహణపై సోమవారం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో డిజిటల్ నాలెడ్జ్ అంశంపై చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు.ఆయన సూచించిన అంశాలను తన ప్రసంగంలో ప్రధాని ప్రస్తావించారు. డిజిటల్ నాలెడ్జ్ విజన్ డాక్యుమెంట్‌పై నీతి ఆయోగ్ (ఔతిబితి ంజీఎనీణ) అధికారులతో చర్చించాలని చంద్రబాబుకు ప్రధాని సూచించారు. దీనిలో భాగంగానే నీతి ఆయోగ్ సీఈవోతో ఆయన సమావేశమయ్యారు.జీ-20 సదస్సుపై జరిగిన అఖిలపక్ష సమావేశంలో చంద్రబాబు కీలక సూచనలు చేశారు. దేశ భవిష్యత్ ప్రయాణంపై విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకోవాలని.. వచ్చే 25 ఏళ్లలో భారత్ నంబర్ వన్‌గా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "మనం సరైన సమయంలో ఐటీ, డిజిటల్ వ్యవస్థను అందుకోగలిగాం. మేధోసంపన్నమైన ఆర్థిక వ్యవస్థకు ఐటీ వెన్నెముక. దీన్ని అందిపుచ్చుకొని ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఇందుకు కారణం మన యువశక్తి సామర్థ్యాలే. ఈ పైచేయి మరో పాతికేళ్లు నిరాటంకంగా కొనసాగుతుంది.యువశక్తిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకొనేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తే 2047 నాటికి మన దేశం నంబర్ వన్‌గా ఎదగడం ఖాయం.

## సెషన్స్ కోర్టు ఉత్తర్వులు రద్దు: మాజీ మంత్రి నారాయణకు హైకోర్టులో ఊరట

అమరావతి: పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల కేసులో ఏపీ మాజీ మంత్రి నారాయణ బెయిల్ రద్దు పిటిషన్‌పై చిత్తూరు సెషన్స్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.మళ్లీ విచారించి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని సెషన్స్ కోర్టును ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. నారాయణకు చిత్తూరు మెజిస్ట్రేట్ కోర్టు ఇచ్చిన బెయిల్‌ను గత నెల 30న సెషన్స్ కోర్టు రద్దు చేసింది. కోర్టులో లొంగిపోవాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను మాజీ మంత్రి నారాయణ సవాల్ చేయగా.. సెషన్స్ కోర్టు ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.



## కొవ్వూరులో 9న మెగా జాబ్‌మేళా

### రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత వెల్లడి



కొవ్వూరు: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సీడాప్ సంయుక్తంగా తూర్పుగోదావరి జిల్లాలో ఈనెల 9న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత తెలిపారు.తన క్యాంపు కార్యాలయంలో సోమవారం దీనికి సంబంధించిన పోస్టరును ఆమె ఆవిష్కరించారు. ఈసందర్భంగా వనిత మాట్లాడుతూ కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి మేళా ప్రారంభం అవుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. 15 ప్రముఖ కంపెనీలు మేళాలో పాలుపంచుకుంటాయన్నారు. 1,367 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారన్నారు. పాలిటెక్నిక్, ఐటీఐ, బీఎస్సీ కెమిస్ట్రీ, బీకామ్, పదో తరగతి, ఎంఫార్మసీ,బీ ఫార్మసీ, డీఫార్మసీ, ఇంటర్ మీడియట్ పూర్తి చేసుకున్న 19 నుంచి 30ఏళ్ల లోపు యువతీ యువకులంతా జాబ్ మేళాను సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.10వేల నుంచి రూ.20వేల వరకు ఆయా కంపెనీలు వేతనం చెల్లిస్తాయన్నారు.ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక నిర్వహిస్తారని జిల్లా ఉపాధి కల్పనా అధికారి కె.హరీష్ చంద్రప్రసాద్ తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ముందుగాపూర్తి వివరాలతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు తమ ఆధార్, పాన్, ఇతర సర్టిఫికెట్స్‌ను వెంట తెచ్చుకోవాలన్నారు. వివరాల కోసం 6303889174, 96664 72877, 90596 41596 నెంబర్‌లను సంప్రదించాలని సూచించారు. జిల్లా నైపుణ్యావృద్ధికారి శీలం ప్రశాంత్, జేడీ ఎం. సుమలత, ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. చాగల్లు: బీసీల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని హోంశాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. చాగల్లు మండలం ఊనగట్లలో నియోజకవర్గ బీసీ నాయకులతో సోమవారం ఆమె సమావేశమయ్యారు. విజయవాడలో జరగనున్న జయహో బీసీ మహాసభకు అధిక సంఖ్యలో తరలి రావాలని మంత్రి పిలుపు నిచ్చారు. బీసీ ప్రజాప్రతినిధులు, నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్లు సంసాని రమేష్, పొన్నాడ సింహాద్రి, చాగల్లు, తాళ్లపూడి, కొవ్వూరు వైఎస్సార్‌సీపీ మండల బీసీ సెల్ అధ్యక్షులు వేకా రాజు, ఎం.పోసిబాబు, కట్టా బ్రాహ్మజీ, వైఎస్సార్‌సీపీ బీసీ నాయకులు అక్షయపాత్ర రవింద్ర శ్రీనివాస్, మట్టా వెంకట్రావు, పిల్లి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు సీఎం జగన్ నివాళి



తాడేపల్లి: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు.తాడేపల్లిలోని సీఎం జగన్ నివాసంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను సీఎం జగన్ గుర్తు చేసుకున్నారు.

## నిరుద్యోగం, అధిక ధరలపై చర్చించాలి..

### అఖిలపక్ష భేటీలో ప్రతిపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో నిరుద్యోగ సమస్య, అధిక ధరలపై ప్రధానంగా చర్చ జరగాలని అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. భారత రక్షణ మంత్రి, లోక్‌సభ ఉపనాయకుడు రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో పార్లమెంట్ ఆవరణలో అఖిపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రభుత్వం తరఫున పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రులు మురళీధరన్, అర్జున్ మేఘ్వాల్, లీడర్ ఆఫ్ ది హౌస్ పీయూష్ గోయల్ హాజరయ్యారు.ఇక ప్రతిపక్షాల నుంచి అధిర్ రంజన్ చౌధరి (కాంగ్రెస్), సుదీప్ బందోపాధ్యాయ్, డెరెక్ ఓ బ్రియాన్ (టీఎంసీ), తిరుచ్చి శివ, టీఆర్ బాలు (డీఎంకే), పశుపతి పరాస్ (ఎల్జేపీ), వందనా చవాన్ (ఎన్‌సీపీ), ఫరూఖ్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), బినోయ్ విశ్వం (సీపీఐ) తదితరులు సమావేశానికి వచ్చారు. కాంగ్రెస్, టీఎంసీలు నిరుద్యోగం అంశాన్ని ప్రధానంగా లేవనెత్తాయి. అదేవిధంగా కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై కూడా చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చించాలని బిజూ జనతాదళ్ కోరింది.



## దక్షిణ కోస్తాంధ్రకు తుపాను ముప్పు..

### అప్రమత్తమైన రెవెన్యూ యంత్రాంగం

అమరావతి: ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడన ద్రోణి మరింత బలపడినట్టు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. ఈ సాయంత్రానికి ఇది క్రమంగా వాయుగుండంగా మారే సూచనలు ఉన్నట్టు వెల్లడించింది.వాయువ్య దిశగా కదులుతూ కోస్తాంధ్ర-తమిళనాడు తీరానికి దగ్గరగా వస్తూ మరింత బలపడి 8వ తేదీ ఉదయానికి తుపానుగా మరే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. దక్షిణ కోస్తాంధ్ర-తమిళనాడు తీరాలకు దగ్గరగా తుపానుగా మారిన అనంతరం తీవ్ర ప్రభావం చూపే సూచనలు ఉన్నట్టు స్పష్టం చేసింది.వాయుగుండం ప్రభావంతో 7వ తేదీ సాయంత్రం నుంచి తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలు, రాయలసీమల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అలాగే 8 నుంచి 10వ తేదీ వరకు దక్షిణ కోస్తా, తమిళనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ప్రత్యేకించి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు తిరుపతి, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లో భారీ వర్షాలకు ఆస్కారమున్నట్టు ఐఎండీ వెల్లడించింది. 7 నుంచి 10వ తేదీ వరకు మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు తీర ప్రాంతాల్లోని రెవెన్యూ యంత్రాంగాన్ని ఏపీ విపత్తు నిర్వహణసంస్థ అప్రమత్తం చేసింది.



## వెంకటగిరి కాదు ఆత్మకూరు నుంచి పోటీ చేస్తా ఆనం

అమరావతి డిసెంబర్ 6ఎమ్మెల్యే ఆనం రామ్ నారాయణ్ రెడ్డి నియోజకవర్గం నుంచి మారిపోయి ఆత్మకూరు నుంచి 2024 ఎన్నికల్లో పోటీ చేస్తారు అని మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్న నేపథ్యంలో పెద్దాయన ఒక క్లారిటీ అయితేవైసీపీలో నెల్లూరు రాజకీయ నేత కలకలం ఎపుడూ రేపుతూనే ఉంటారు. ఆయన మాట్లాడరు కానీ ప్రచారం అయితే చాలానే జరుగుతూ ఉంటుంది. కాంగ్రెస్ టీడీపీ రాజకీయాలలో పనిచేసిన ఆనం వైసీపీలో ప్రస్తుతం ఉన్నారు. ఆయన వెంకటగిరి నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. మంత్రి పదవి గ్యారంటీ అనుకుంటే జగన్ షాకిచ్చారు. నాటి నుంచి ఆయన అన్యమనస్కంగానే పార్టీలో ఉంటున్నారు అన్నది ప్రచారం లో ఉన్న విషయం.ఎప్పటికపుడు ఆనం టీడీపీలో చేరిపోతారు అని వార్తలను మెయిన్ స్ట్రీమ్ మీడియాతో పాటు సోషల్ మీడియా కూడా వండి వార్చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆనం వారు లేటెస్ట్ గా మీడియాకు ఒక క్లారిటీ ఇచ్చేశారు. తాను అయిదేళ్ళ పాటు ప్రజలు ఎన్నుకున్న వైసీపీ ఎమ్మెల్యేని అని ఆయన చెప్పడం విశేషం. తన మీద మీడియాలో వస్తున్న వార్తలు అన్నీ వేరే విధమైన ఆలోచనలు చేసే వారి పనే అన్నట్లుగా మాట్లాడారు.తాను వెంకటరిగి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా చివరి రోజు వరకూ పనిచేస్తాను అని చెప్పారు. ఇక వచ్చే ఎన్నికల్లో తాను ఎక్కడ నుంచి పోటీ చేయాలి అన్నది జగన్ నిర్ణయిస్తారని ఆయన చెప్పడం విశేషం. తన నాయకత్వంలో వెంకటగిరిలో వైసీపీ పార్టీ పనిచేస్తోందని ఆయన బల్లగుద్ది మరీ చెప్పారు. తనకు వేరే ఆలోచనలు లేవని అలా ఉన్న నాడు ముందుగా కాగితం మీద రాసి ఆ తరువాత తానే దాన్ని చెబుతాను అని ఆనం చెప్పడమూ గమనార్హం.అంటే తనకు వేరే ఆలోచనలు లేవు అని ఖండించి ఊరుకోకుండా ఉంటే చెబుతాను అని ఒక సంకేతం ఆనం ఇచ్చారా అన్న చర్చ అయితే సాగుతోంది. ఇక ఆనం వెంకటగిరి నియోజకవర్గం నుంచి మారిపోయి ఆత్మకూరు నుంచి 2024 ఎన్నికల్లో పోటీ చేస్తారు అని మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్న నేపథ్యంలో పెద్దాయన ఒక క్లారిటీ అయితే ఇచ్చారు. అయితే ఆ క్లారిటీ ఏడాదిన్నరలో జరగబోయే ఎన్నికల వరకూ మాత్రమే.ఆయన చెప్పినట్లుగా అంతవరకూ తాను వైసీపీ ఎమ్మెల్యేను అన్నారు. ఇక ఎక్కడ నుంచి పోటీ చేయించాలో జగన్ ఇష్టమన్నారు. అలా బంతిని జగన్ కోర్టులో ఆనం వేసి ప్రస్తుతానికి ఈ ప్రచారానికి బ్రేకులు వేశారు. అదే టైం లో ఊహాగానాలకు అవకాశాలూ ఇచ్చారు. ఏది ఏమైనా నెల్లూరు పెద్దాయన కదా. ఆయన రాజకీయ అనుభవం ముందు ఏ ప్రచారం అయినా డొల్లగా కొట్టుకుపోవడమే కదా జరిగేది.

# సంపాదకీయం

బుధవారం 07-12-2022

## పెళ్లి కావడం లేదని మనోవ్యధతో ఆత్మహత్యలు

ఏ అమ్మాయికైనా, లేదంటే అబ్బాయికైనా వారి వివాహం చేసుకునే భాగస్వాములు మంచి వారై ఉండాలని అనుకుంటారు. మంచి భర్త కావాలని, మంచి భార్య దొరకాలని కలలు కంటుంటారు. అలా మంచి లక్షణాలున్న భాగస్వామి దొరికితే జీవితం సాఫీగా సాగుతుంది. కానీ పెళ్లి చేసుకునే వయస్సు దాటిపోతూ అమ్మాయికి అబ్బాయి, అబ్బాయికి అమ్మాయికి దొరకకపోతే వాళ్ల పరిస్థితి దారుణంగా ఉంటుంది. అయితే కేవలం పెళ్లి కావడం లేదనే బాధతో ఏకంగా సూసైడ్ చేసుకున్నవాళ్లు కొందరైతే.. ఏకంగా మాజీ సీఎంకే లేఖ రాసిన పెళ్లికానీ ప్రసాద్‌లు చాలానే ఉన్నారు. ఇదిలా ఉంటే.. తాజా నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ఆఫ్ ఇండియా విడుదల చేసిన గణాంకాలు, పెళ్లి కావడం లేదన్న మనోవ్యథతో ప్రాణాలు తీసుకుంటున్న మగవారి సంఖ్య పెరుగుతున్న విషయాన్ని వెల్లడిస్తున్నాయి.గత ఏడాది 2021లో దేశవ్యాప్తంగా కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి శాతం మొత్తం ఆత్మహత్యల్లో 56.6 శాతం ఉన్నట్లు ఎన్సీఆర్బీ రికార్డులలో తేలింది. ఇందులో వివాహంతో ముడిపడి ఉన్న ఆత్మహత్యలు 4.8శాతం ఉన్నాయి. మరీ ముఖ్యంగా కరోనా కారణంగా చేస్తున్న ఉద్యోగాలు కూడా కోల్పోతున్నారు. మరోపక్క పెళ్లి ఫిక్స్ అయిన తర్వాత కొన్ని కారణాల వల్ల ఆగిపోయే పరిస్థితి కనిపిస్తుంది. దీంతో చాలామంది సమాజంలో ఉన్న యువతీ యువకులు పెళ్లి సమస్య కారణంగా కెరియర్ పై సరైన అవగాహన దృష్టి పెట్టలేకపోతున్నారు. యువతరం ఎదుర్కొంటున్న సమస్యలు నిరుద్యోగం తర్వాత జీవితంలో అతి ముఖ్య ఘట్టం పెళ్లి. ఒక పక్క ఉద్యోగాలు లేక మరో పక్క పెళ్లి చేసుకునే విషయంలో కాలం గడిచిపోతూ ఉండటంతో.. పాటు చుట్టుపక్కల ఉండేవాళ్లు, బంధువులు పెట్టే ఒత్తిడితో యువతరం నలిగిపోతోంది. పెళ్లి చేసుకోవాలంటే కచ్చితంగా ఉద్యోగం ఉండాల్సిన పరిస్థితి. కుటుంబం సాఫీగా జరగాలంటే ఒక అద్భుతమైన జాబ్ ఉంటేనే అవతలివాళ్ళు కమిటీ అయ్యే పరిస్థితి ప్రస్తుతం ఉంది. ఇక గత ఏడాదిలో దేశవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న స్త్రీ, పురుష నిష్పత్తిలో ఎక్కువగా అబ్బాయిలే ఉన్నట్లు తెలుస్తోంది. ఆత్మహత్యలకు కారణమవుతున్న కుటుంబ సమస్యల్లో ప్రధానంగా కనిపించేది వివాహం. వైవాహిక సంబంధ సమస్యలతో పురుషులు ప్రాణాలు తీసుకుంటున్న ధోరణి పెరుగుతోంది. అయితే నిజానికి మహిళలు మానసికంగా సున్నితంగా బలహీనంగా ఉంటారన్నది సమాజాంలో వినిపించే అభిప్రాయం. కానీ ఇటీవల కాలంలో మాత్రం ఇందుకు భిన్నంగా మానసిక మనోవేదనకు గురి అయి, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. 2020లో పెళ్లి కాలేదని ఆత్మహత్య చేసుకున్న మగవారి సంఖ్య 1348గా ఉంటే, అదే 2021 వచ్చేసరికి ఆ కారణంతో ప్రాణాలు తీసుకునే మగవాళ్ల సంఖ్య 1616కు పెరిగింది. కానీ.. మగవాళ్లలో ఆత్మహత్యలు పెరిగినట్లు రికార్డులలో కనిపిస్తున్నప్పటికీ, ఆడవాళ్లలో ఆత్మహత్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. పెళ్లి సెటిల్ కాలేదన్న మనోవేదనలో తెలంగాణ రాష్ట్రంలో 71మంది మగవాళ్లు, 23 మంది ఆడవాళ్లు ప్రాణాలు తీసుకున్నారు. హైదరాబాద్ నగరంలో 8 మంది సూసైడ్ చేసుకుంటే, అందులో ఒక్కరు కూడా ఆడవాళ్లు లేరని ఎన్సీఆర్బీ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 18 మంది మగవారు, 9 మంది ఆడవాళ్లు ఆత్మహత్య చేసుకున్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. ఇక పెళ్లి చేసుకున్న తర్వాత భార్యభర్తల కాపురాలు సాఫీగా సాగుతున్నయా..? అంటే.. కచ్చితంగా లేవనే విషయం కూడా సర్వే తేలింది. అయితే భార్యభర్తలు విడాకులు తీసుకుని ఎవరి జీవితాలకు నచ్చినట్లు వాళ్లు బ్రతకడం వరకు బాగానే ఉంది. కానీ.. తల్లిదండ్రులు విడాకులు తీసుకోవడం వల్ల వాళ్ల పిల్లల జీవితాలే చిద్రమవుతున్నాయనే చెప్పాలి.

# టీడీపీ లక్ష్యంగా ఈడీ...?

విజయవాడ, డిసెంబర్ 6, ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ లక్ష్యంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయపు పన్ను శాఖ అధికారుల దాడులు జరుగుతున్నాయా? అంటే అవుననే అనిపిస్తుంది. జేసీ ప్రభాకర్ రెడ్డితో మొదలయిన ఈడీ దాడులు వరసగా టీడీపీ అనుకూల వర్గాలపై తనిఖీలకు దిగుతున్నట్లే కనిపిస్తున్నాయి. టీడీపీని ఆర్థిక దిగ్బంధనం చేయడానికి, ఆ పార్టీకి అనుకూలురైన వారిని భయపెట్టడానికి ఈడీ, ఐటీ రూపంలో దాడులు జరుగుతున్నాయా? అన్న అనుమానం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. ఎందుకంటే వరసగా జరుగుతున్న ఐటీ, ఈడీ దాడులు పసుపు పార్టీకి చెందిన సానుభూతిపరులనే టార్గెట్ చేస్తూ జరుగుతున్నవే కావడం గమనార్హం. జరుగుతున్న దాడులని ఎవరూ చెప్పకపోయినా.. జరుగుతున్న దాడులన్నీ ప్రతిపక్ష టీడీపీకి అనుకూలురుకు చెందినవే కావడంతో భయభ్రాంతులను చేయడానికేనన్న అనుమానాలు కలుగుతున్నాయి. సాధారణంగా ఎన్నికలకు ముందు ఐటీ, ఈడీ దాడులు జరుగుతుంటాయని రాజకీయ నేతలు లెక్కలు వేసుకుంటారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలకు నిధులు మళ్లించేందుకు ఏ పార్టీకి అనుకూలురైనా పారిశ్రామికవేత్తలు ఆ పార్టీకి ఉంటారు. ఎన్నికల సమయంలో ఈ నిధులు ఉపయోగపడతాయి. ఏపీలో ఈసారి ఎలాగైనా టీడీపీ అధికారంలోకి రావాలనుకుంటుంది. ఇప్పటికే ఆర్థికంగా, రాజకీయంగా పార్టీ కొంత ఇబ్బందులు పడుతుంది. ఇప్పుడు ఆ పార్టీ ఆర్థిక మూలాలపైన కూడా దెబ్బతీసే విధంగా ఈ దాడులు జరుగుతున్నట్లు జరుగుతున్న సంఘటనలను బట్టి అర్థమవుతుంది. జేసీ ప్రభాకర్ రెడ్డికి చెందిన 22 కోట్ల ఆస్తులను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. పెనుకొండలోని టీడీపీ నేత సవిత ఇంట్లో సీబీఐ అధికారులు దాడులు చేశారు. కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. సవిత భర్త రైల్వే కాంట్రాక్టర్ కావడంతో అందిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు తెలిసింది. ఇక తాజాగా బెజవాడలో మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి, అక్కినేని ఉమెన్స్ ఆసుపత్రిలోనూ ఈడీ, ఐటీ సోదాలు నిర్వహించాయి. రెండు రోజుల పాటు జరిపిన ఈ సోదాల్లో అనేక కీలక విషయాలను రాబట్టింది. రెండు ఆసుపత్రులు తెలుగు దేశం పార్టీ సానుభూతిపరులకు చెందినవే. దాదాపు 43 కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని ఆరోపణలు వచ్చాయి. కోవిడ్ సమయంలో వసూలు చేసిన నిధులకు లెక్కలు లేకుండా చేయడం, అక్కినేని ఆసుపత్రిలో అదనపు భవనం నిర్మాణం కోసం వసూలు చేసిన సొమ్ము కూడా హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ కంపెనీలకు మళ్లించారని ఈడీ, ఐటీ అధికారులు గుర్తించారంటారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సోదాలతో ఒక వర్గంలో భయం మొదలయిందంటున్నారు. పక్కా సమాచారంతోనే ఈ దాడులు జరుగుతున్నాయంటున్నారుఇక తాజాగా స్కిల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ కు సంబంధించి అవకతవకలు జరిగాయంటూ ఈడీ 26 మందికి నోటీసులు జారీ చేసింది. మాజీ ఐఏఎస్ లక్ష్మీనారాయణ, మాజీ ఎండీ గంటా సుబ్బారావులతో పాటు అనేక మందికి నోటీసులు జారీ చేసింది. ఐటీశాఖకు అప్పట్లో నారాలోకేష్ మంత్రిగా ఉన్నారు.. ఈ స్కిల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ గత చంద్రబాబు హయాంలో ఏర్పాటయిందే. ఇందులో 370 కోట్ల చెల్లింపులకు సంబంధించి జీఎస్టీ చెల్లించలేదని, అవకతవకలు జరిగాయని అనుమానిస్తుంది. ఇలా గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలతో పాటు టీడీపీ అనుకూలురు మీదనే ఈడీ, ఐటీ దాడులు జరుగుతుండటం రాజకీయంగా కలకలం రేపుతుంది.

# పైన మిర్చి...లోపల గంజాయి

ఒంగోలు, డిసెంబర్ 6, మిరప తోట భలే ఉంది. ఈ రైతు ఏం మందులు వేస్తున్నాడో, ఎలా సాగు చేస్తున్నాడో అనుకుంటున్నారా..? ఆగండి.. ఆగండి ఇక్కడ అసలు కథ వేరే ఉంది. చక్కనైన మిరప మధ్యలో.. ఘాటైన మరో మత్తు వ్యవహారం దాగి ఉంది. ఎవరైనా చేలోకి వెళ్లి చూశారో లేక ఆ పొలం నుంచి వాసన తేడాగా వస్తుందని సమాచారం ఇచ్చారో తెలియదు కానీ.. వన్ ఫైన్ పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు అ పొలం వద్ద వాలిపోయారు. లోపలికి వెళ్లి తనిఖీ చేయగా.. వారి అనుమానం నిజమైంది. మిరప చెట్ల కంటే ఏపుగా పెరిగిన గంజాయి మొక్కలను పొలం మధ్యలో పోలీసులు గుర్తించారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా పెద దోర్నాల మండలం బొమ్మలాపురం గ్రామ పరిధిలోని పొలంలో వెలుగుచూసింది.ప్రకాశం జిల్లాలో మత్తుపై వార్ ప్రకటించారు యంగ్ అండ్ డైనమిక్ ఎస్పీ మాలిక గార్గ్. గంజాయి సప్లై చేసి పట్టుబడ్డ పాత నేరస్థులను పిలిచి వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటివరకు ఒక లెక్క.. ఇప్పట్నుంచి మరో లెక్క.. మత్తు పదర్థాలతో దొరికితే.. సెల్‌లో చిప్పకూడు తినేలా చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. కానీ మత్తుగాళ్లు మాట వినలేదు. అదే పనిగా ఒంగోలు పరిసర ప్రాంతాల్లో గంజాయి రవాణా చేస్తున్నారు. కొందరైతే ఏకంగా ఇళ్లలోనే గంజాయి పెంపకం మొదలెట్టారు. దీంతో స్పెషల్ టీమ్‌ను రంగంలోకి దించారు ఎస్పీ. ఈ టీమ్ గంజాయి బ్యాచ్‌ల తోలు తీస్తుంది.ప్రకాశం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) మాలిక గార్గ్ ఆదేశాలలో మార్కాపూర్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో

సీఐ రాగమయి, దోర్నాల సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు బొమ్మలాపురం గ్రామ పరిధిలోని పొలంలో మిర్చి పంటలో తనిఖీలు నిర్వహించారు. పంట మధ్యలో గంజాయి మొక్కలు కనిపించడంతో వాటిని పీకి వేసి.. కాల్చివేశారు. మిర్చి పంట రైతు అడపాల చిన్న కొండయ్యకు చెందినదిగా గుర్తించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తమ లిమిట్స్‌లో కొద్దిరోజులుగా గంజాయి సాగు సమాచారంతో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. మెరుపుతాడులతో మత్తుగాళ్లను హడలెత్తిస్తున్నారు.

# వైసీపీ గూటికి హర్షకుమార్..



కాకినాడ, డిసెంబర్ 6, గోదావరి జిల్లాల్లో రాజకీయం ఎప్పుడూ హాట్ గానే ఉంటుంది. ప్రత్యర్థి పార్టీల ఎత్తులు చిత్తు చేస్తూ రాజకీయాలు చేస్తుంటారు నేతలు. సార్వత్రిక ఎన్నికలకు ముందే ఏపీలో ముందస్తు ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతుండడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. తాజాగా అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్, రాజ్యసభ సభ్యుడు, వైసీపీ సీనియర్ నాయకుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ ఇద్దరూ కలిసి మంతనాలు జరిపారు. ఇక హర్షకుమార్ వైసీపీలోకి చేరడం లాంఛనమే అన్న సంకేతాలు విపినిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో కీలక పదవులు చేపట్టిన హర్షకుమార్ అమలాపురం ఎంపీగా రెండు సార్లు పోటీచేసి గెలుపొందారు. ఎస్సీ సామాజిక వర్గం నుంచి బలమైన నాయకుడిగా హర్షకుమార్‌కు పేరుంది. అదే సమయంలో కాపు, శెట్టిబలిజ తదితర సామాజిక వర్గాల్లోనూ హర్ష కుమార్‌కు మంచి సంబంధాలున్నాయి. ఇతర పార్టీల్లో ఉన్న చాలా మంది హర్షకుమార్‌కు గతంలో అనుయాయులుగా ఉన్నారు. ఇటీవల ప్రకటించిన పీసీసీ పదవుల కేటాయింపులపై హర్షకుమార్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్ష పదవిని ఆశించిన హర్షకుమార్‌కు ప్రచార కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించింది అధిష్టానం. అది కూడా అగ్రవర్ణాలకు ఇవ్వకపోయారా? అంటూ అధిష్టానానికి సెటైర్ వేశారు హర్షకుమార్. కొన్ని రోజులుగా సైలెంట్ ఉన్న హర్షకుమార్ ఇటీవల అమలాపురంలో జరిగిన ఎస్సీల ఆత్మీయ సమావేశంలో కూడా రాజకీయాలు టచ్ చేయలేదు. పలు సందర్భాల్లో వైసీపీపై బహిరంగంగానే విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టిన హర్షకుమార్ రాజమండ్రిలో జరిగిన ఓ నిరసనలో అరెస్ట్ అయ్యారు కూడా. అయితే వైపీపీ అధిష్టానం పిల్లి సుభాష్ చంద్రబోస్ ద్వారా హర్షకుమార్‌తో జరుపుతోన్న మంతనాలు చాలా వరకు ఫలించాయన్న టాక్ వినిపిస్తోంది.అమలాపురం పార్లమెంట్ అభ్యర్థిగా వైసీపీ తరపున హర్షకుమార్ పోటీచేసే అవకాశాలున్నట్లు బాగా ప్రచారం జరుగుతోంది. హర్షకుమార్ కూడా ఇదే కోరుకుంటున్నట్లు, అదే విధంగా తమ కుమారులకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. అమలాపురంలో పార్లమెంటు అభ్యర్థిగా టీడీపీ తరపున దివంగత లోక్‌సభ స్పీకర్ బాలయోగి తనయుడు హరీష్ మాధూర్ రంగంలో ఉన్నారు. 2019లో కూడా వైసీపీ అభ్యర్థి చింతా అనురాధకు గట్టిపోటీ ఇచ్చారు. ఈసారి హరీష్ మాధూర్ గెలిచేందుకు చాలా అవకాశాలున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. అమలాపురం ఎంపీగా ఉన్న చింతా అనురాధపై అధిష్టానం అంతగా గురిగా లేకపోవడం, ఆమె కూడా ఈ సారి ఎమ్మెల్యే టికెట్టుపై ఆసక్తిని కనపరచడంతో వైసీపీ తరపున అమలాపురం ఎంపీ అభ్యర్థిగా జీవీ హర్షకుమార్ బరిలోకి దింపే అవకాశాలే ఉన్నాయని తెలుస్తోంది.ఏపీ పీసీసీ అధ్యక్షుడి పదవి ఆశించిన హర్ష కుమార్ ఆ పదవి దక్కకపోవడంతో కాంగ్రెస్ అధిష్ఠానంపై అసహనంతో ఉన్నారు. దీంతో ఆయనకు కేటాయించిన ప్రచార కమిటీ ఛైర్మన్ పదవి కూడా చేపట్టనని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు లేఖ రాశారు. కాంగ్రెస్ కూడా అగ్రవర్ణాలకే ప్రాముఖ్యత ఇస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్న హర్ష కుమార్ ను వైసీపీ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ కలవడంతో ఊహాగానాలు మొదలయ్యాయి. హర్ష కుమార్ వైసీపీలో చేరేందుకు సిద్ధమయ్యారని జోరుగా ప్రచారం జరుగుతోంది.

## నేడు సాయుధ దళాల పతాక దినోత్సవం




నీటిని గడ్డకట్టించే తీవ్ర చలిలో, కుండపోత వర్షాలైనా, భగ్గుమనే ఎండలతో పాటు ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా ఏమాత్రం ఆత్మస్థైర్యం చెక్కుచెదరక కఠోర దేశభక్తితో దేశ సరిహద్దుల్లో దేశ ప్రజల ప్రాణ, మాన, ఆస్తి పరిరక్షణకు నిరంతరం పహరాకాసే హమారా సైనికులకు బుధవారం సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా జోహార్లు. దేశ స్వాతంత్ర్యం అనంతరం 1949 సంవత్సరంలో రక్షణమంత్రి కమిటీలో ప్రతి ఏటా డిసెంబరు 7వ తేదీ సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారు. మూడు విభాగాల్లోని భారత సైనిక భద్రతా దళాల్లో భారత సైనికదళం, భారత నౌకాదళం, భారత వైమానికదళం ఉన్నాయి. 14 లక్షలకు పైబడిన సైన్యంతో భారత రక్షణ దళాలు ప్రపంచంలోని అన్ని దేశాలలో 3వ అతి పెద్ద సైన్యం కలిగిన దేశంగా ఉంది. భారత రక్షణ దళాలలన్నింటికి సర్వసైన్యాధక్షుడుగా భారత రాష్ట్రపతి వ్యవహరిస్తారు. ప్రధానమైన ఈ మూడు రక్షణ దళాలతోపాటు తీర రక్షక దళం, పారామిలటరీ దళాలు కూడా వీటిలో అంతర్భాగాలే. భారత సాయుధ దళాలు అనేక సైనిక చర్యల్లో 1947, 1965, 1971 సంవత్సరాల్లో పాల్గొన్నాయి. అందులో 1963లో చైనా యుద్ధం, పోర్చుగీసు యుద్ధం, 1987లో చైనా ఘర్షణ, కార్గిల్ యుద్ధం, సీయాచిన్ ఘర్షణలో పాల్గొన్నాయి. 2014లో ప్రపంచంలో అత్యధికంగా ఆయుధాలను దిగుమతి చేసుకున్న దేశాలలో భారతదేశం అగ్రస్థానంలో నిలిచింది.

## ధాన్యం సేకరణలో కొత్త విధానం

విజయవాడ, డిసెంబర్ 6, ధాన్యం సేకరణలో అత్యంత పారదర్శకంగా రైతులకు డబ్బులు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎంఎస్‌పీ కంటే పైసా తగ్గకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ధాన్యం కొనుగోళ్లపై కొత్త విధానాన్ని తీసుకొచ్చామన్నారు. ఖరీఫ్ ధాన్యం సేకరణపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం.. ధాన్యం సేకరణలో తొలిసారిగా మిల్లర్ల ప్రమేయాన్ని తీసేశామని చెప్పారు. కొత్త విధానంలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిన్న సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. గోనెసంచులు సిద్ధం చేయడం, రవాణా, కూలీ ఖర్చుల రీయింబర్స్‌లో జవాబుదారీతనం ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు మేలు చేసేలా మరింత మెరుగ్గా దీనిని తీర్చిదిద్దాలి. రవాణా, సంచుల ఖర్చులను ప్రభుత్వమే చెల్లిస్తోందని రైతులకు వివరంగా చెప్పాలి" అని సీఎం అన్నారు. రైతులకు చేసే చెల్లింపులన్నీ అత్యంత పారదర్శకంగా ఉండాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ నుంచి డీబీటీ పద్ధతిలో డబ్బు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. రవాణా, గన్నీ బ్యాగుల ఖర్చులను ప్రభుత్వమే చెల్లిస్తోంది.

ఈ విషయాన్ని వారికి అర్థమయ్యేలా చెప్పాలి. రైతులకు కనీస మద్దతు ధర కన్నా.. ఒక్కపైసా తగ్గకుండా రేటు రావాలి. ఆ ఉద్దేశంతో కొత్త విధానానికి శ్రీకారం చుట్టాం. దీని కోసం ధాన్యం సేకరణలో తొలిసారిగా మిల్లర్ల ప్రమేయాన్ని తీసేశాం. చిన్న చిన్న సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. రైతులకు మేలు చేసేలా మరింత మెరుగ్గా దీన్ని తీర్చిదిద్దాలి. ధాన్యం సేకరణ కోసం తయారు చేసిన యాప్‌లో.. సిగ్నల్స్ సమస్యల వల్ల అక్కడక్కడా ఇబ్బందులు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఆఫ్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకుని, సిగ్నల్ ఉన్న ప్రదేశాల్లోకి వెళ్లగానే ఆ వివరాలన్నీ ఆటోమేటిక్‌గా ఆన్‌లైన్‌లోకి లోడ్ అయ్యేలా మార్పులు చేసుకోవాలి. అనేక ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే ఇలాంటి పద్ధతులు పాటిస్తున్నామని వైఎస్.జగన్ తెలిపారుమరోవైపు.. పౌర సరఫరాలశాఖ జిల్లా మేనేజర్ల విధులపై ఎస్‌ఓపీలను తయారుచేయాలని సీఎం జగన్ సూచించారు. వీటిని పాటించేలా పర్యవేక్షణ ఉండేలా చూడాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కలిగించాలన్న ముఖ్యమంత్రి.. వారిని ప్రోత్సహించాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిల్లెట్స్ సాగు పెరిగిందన్న ఆయన.. కోరుకున్న వారికి వాటిని సరఫరా చేయాలని వివరించారు.

# డేటింగ్ యాప్స్ తో మోసాలకు తెర..

కర్నూలు, డిసెంబర్ 6,రొటీన్ లైఫ్ బోర్ కొడుతోందా ! లైఫ్ పార్ట్‌నర్ కోసం వెతకడం వెతుకుతున్నారా అయితే ఈ లింక్ ను క్లిక్ చేయండి. అందమైన అమ్మాయిలు క్షణాల్లో మీకు అందుబాటులోకి వస్తారు అంటూ ప్రకటనలు గుప్పిస్తారు. ఒక్క సారి క్లిక్ చేశారా.? ఇక మీ సంగతి అంతే. దెబ్బకు మీ జేబులు ఖాళీ అయిపోతాయి. ఇలాంటి గ్యాంగ్‌లు చాలా ఉన్నాయి. ముఖ్యంగా యువకులను, జాబ్ చేస్తున్న మగవారిని టార్గెట్‌గా చేసుకుని కొన్ని ముఠాలు రెచ్చిపోతున్నాయి. ఆన్‌లైన్ డేటింగ్ పేరుతో నిలువునా దోచేస్తారు. అమ్మాయిల ఫోటోలు పెట్టి, రూ. 2000 చెల్లిస్తే చాలు అమ్మాయి మీ ఇంటికి వస్తుందంటూ ప్రచారం చేస్తారు. విషయం తెలియని చాలా మంది కుర్రాళ్లు ఇలాంటి ప్రటనలను నమ్మి జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. మరీ ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ జమానాలో ఇస్మార్ట్ కేటుగాళ్ల ఆగడాల మరింత ఎక్కువ అయ్యాయనే చెప్పాలి. ఇదిలా ఉంటే.. తాజాగా జరిగిన ఓ సర్వే ప్రకారం.. టిండర్ అనే డేటింగ్ యాప్ ద్వారా కిడ్నాప్‌లకు గురి అవుతున్నారని వీరిలో ముఖ్యంగా బాధితులుగా పురుషులే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కేవలం ఒంటరిగా ఉండే అంకుల్స్ ను, యువకులను మాత్రమే టార్గెట్ చేస్తారంటా సైబర్ కేటుగాళ్లు. 40 ఏళు పైబడి, కాస్త ఆస్తిపాస్తులు ఉన్న ఒంటరి పురుషులు బాధితులు అవుతున్నారు. చాలామంది నేరగాళ్లు, టిండర్ యాప్‌లో ప్రలోభపెట్టే మెసేజ్‌లు చేయడం ద్వారా, వీలైనంత త్వరగా కలవాలని ఆశ పుట్టించేలా మాట్లాడటం ద్వారా బాధితులను ఆకర్షిస్తున్నట్లు తెలుస్తోంది. అందమైన అమ్మాయిల ఫోటోలు ఉంచి, ముందుగానే టార్గెట్ ఫిక్స్ చేసుకున్న వ్యక్తికి ఫేక్ అమ్మాయి ఐడీతో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెడుతారు నేరగాళ్లు. ఆ తర్వాతి లేదా రెండు మూడు రోజుల తర్వాత బాధితులను సాయంత్రం సమయంలో, ఓ మారుమూల ప్రాంతాల్లో పర్సనల్‌గా కలుద్దామంటూ కేటుగాళ్లు కోరుతారు. ఈ విషయాలన్నింటిని చాటింగ్ రూపంలో లేదా వాయిస్ చేంజర్ యాప్‌తో అబ్బాయి వాయిస్‌ను అమ్మాయి వాయిస్‌గా మార్చి బాధితుడికి కాల్స్ చేస్తారు. యాప్‌లో పరిచయమైన రెండు, మూడు రోజుల తర్వాత ఇలాంటి సమావేశాలు జరుగుతాయని కొంత మంది బాధితులు తెలిపారు. ఇలా చెప్పిన ప్రాంతానికి బాధితుడు లేదా బాధితురాలు వచ్చిన వెంబడే కిడ్నాప్‌లు చేసి మరీ డబ్బులు తీసుకుని జంప్ అవుతారు. ఇక మరోరకంగా కూడా దోపిడికి పాల్పడే అవకాశం ఉంది. మరో కొద్ది గంటల్లో కలుస్తామన్న సమయంలో ఏదైన అర్జెంట్ వర్క్ ఉందని లేదా ఇంట్లో ప్రాబ్లమ్ ఉందన్న కారణంతో బాధితుడి నుంచి డబ్బులు లాగుతారు. అలా కొంచెం కొంచెంగా మొదలై.. ఒకేసారి భారీ మొత్తంలో డబ్బులు తీసుకుని, ఆ తర్వాత సిమ్ కార్డ్‌ను మార్చేస్తారు. అయితే భారత్ ఇప్పటి వరకు నమోదైన కేసుల్లో డేటింగ్ యాప్స్ ద్వారా మోసపోయి, కిడ్నాప్ అయి వాళ్ల సంఖ్యే ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాదు, ఈ మోసాలు ప్రధానంగా ముంబై, ఢిల్లీ, రాయ్‌పూర్, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లోనే జరుగుతున్నాయని అధికారులు చెబుతుంటారు. కొంతమంది కిలాడీ లేడీలు ఫేక్ వివరాలతో టిండర్ వంటి డేటింగ్ యాప్స్‌లో అకౌంట్ క్రియేట్ చేసుకుంటారు. ఆ తర్వాత యాప్‌లో ఉన్న రిచ్ పర్సన్‌ను టార్గెట్ చేసి, అతడికి రిక్వెస్ట్‌లు పెట్టి ఆపై వీళ్లే బాధితుడికి ఫోన్ నెంబర్ ఇస్తారు. ఆ తర్వాత ఏదో మాట్లాడుతున్నట్లు నటిస్తూనే.. రొమాటింక్ మూడ్‌లోకి బాధితుడిని తీసుకువచ్చి న్యూడ్స్ కాల్స్ మాట్లాడేలా ప్లాన్ చేస్తారు కిలాడీ లేడీలు.

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు మొదలు

విజయవాడ, డిసెంబర్ 6, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు ప్రారంభమైంది. పదేళ్ల లోపు సర్వీసు ఉన్న వారిని ఉద్యోగాల నుండి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గుట్టుచప్పుడు కాకుండా ఆదేశాలను జారీ చేసింది. ఈ మేరకు నవంబర్ 28వ తేదినే ప్రభుత్వం అన్ని శాఖలకు ఉత్తర్వులు పంపినట్లు సమాచారం. పై నుండి అందిన ఆదేశాల అమలుకు అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో శనివారం ఈ విషయం రాష్ట్ర వ్యాపస్తంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులలో కలకలం ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా పదేళ్లలోపు సర్వీసు ఉన్న 2.40 మంది ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. ఏ రోజైనా తమ ఉద్యోగం రెగ్యులర్ అవుతుందని ఆశించిన వీరందరూ ఇప్పుడు తమ భవిష్యత్తు ఏమవుతుందోనన్న ఆందోళనలో చిక్కుకున్నాయి. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల కష్టాలు తీరుస్తామని జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. 'సమాన పనికి- సమాన వేతనం' ప్రాతిపదికన న్యాయం చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. ఇటీవల ఒడిషా ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ ఉద్యోగుందరినీ క్రమబద్ధీకరించడం, భవిష్యతు ?తలో అటువంటి నియమాకాల ను చేసేది లేదని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రంలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లోనూ ఆశలు నెలకొన్నాయి. దీనికి తగ్గట్టుగానే పదేళ్ల సర్వీసు నిండిన వారినందరినీ క్రమబద్ధీ కరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందంటూ వార్తలు కూడా వచ్చాయి. అయితే, ఆచరణలో జరిగింది దానికి భిన్నం. పదేళ్లలోపు సర్వీసు ఉన్న వారిని ఇళ్లకు పంపాలని నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పదేళ్లకన్నా ఎక్కువ సర్వీసు ఉన్న వారిలో కూడా భవిష్యత్తులో తమ పరిస్థితి ఏమవుతుందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం నాలుగు రకాల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపై వేటు పడనుంది. వీరిలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, అటెండర్లు ఉన్నారు. ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో ఈ విధులు నిర్వహిస్తూ పది సంవత్సరాల సర్వీసు పూర్తి చేయని వారిని గుర్తించే ప్రక్రియ ప్రారంభమైంది. క్షేత్రస్థాయి నుండి సమాచారం అందిన తరువాత ఏ శాఖకు సంబంధించి ఆ శాఖ విడివిడిగా తొలగింపు ఆదేశాలను జారీ చేయనుందని సమాచారం. శనివారం 'డైరక్టరేట్ ఆఫ్ వర్క్స్ అక్కౌంట్స్' ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ ఉత్తర్వులలో 'ప్రభుత్వం నుండి ఆదేశాల ప్రకారం పది సంవత్సరాలు పూర్తి కానివారినందరిని తక్షణమే సర్వీసు నుండి నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని జెడిడబ్ల్యుఎలను, పిఎఓలను ఆదేశించారు. ఈ మేరకు తొలగించిన వారిలో మూడు సంవత్సరాల నుండి 8 సంవత్సరాల తొమ్మిది నెలల సర్వీసును పూర్తి చేసిన వారు కూడా ఉన్నారు. పది సంవత్సరాల సర్వీసుకు ఒక్క రోజు తక్కువైనా నిలిపివేయక తప్పదని అధికారులు అంటున్నారు. సమైక్య రాష్ట్ర విభజన అనంతరం 90 వేల మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా రిక్రూట్ అయ్యారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రిక్రూట్ మెంట్ కోసం ఏకంగా 'ఆప్కాస్' అనే వ్యవస్థను తీసుకొచ్చింది. దీని ద్వారా నియామకాలు చేసింది. వీరందరుకూడా తమ ఉద్యోగాలు రెగ్యులర్ అవుతాయని ఆశిస్తూ ఉన్నారు. తాజా ఉత్తర్వులు వీరికి శరాఘాతంగా మారాయి. వీరికి రూ.16 వేల నుంచి రూ.23 వేలలోపు స్వల్ప జీతాలు ఇస్తున్నారు. వీరిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 'ఏ ఒక్క ఉద్యోగిని తొలగించం' సమానపనికి సమాన వేతనం' 'ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తాం' అని ప్రతిపక్ష నాయకునిగా జగన్‌మోహన్‌రెడ్డి హామీనిచ్చి, నేడు అందుకు భిన్నంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తూ ఆదేశాలు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ టీచర్స్ అండ్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## రాష్ట్రపతి పర్యటనలో రోజాకు అవమానం



అమరావతి డిసెంబర్ 6 ఎక్కడైనా.. ఎప్పుడైనా.. తన హావాను నిరూపించుకునేందుకు రెడీగా ఉండే ఏపీ మంత్రి వైసీపీ ఫైర్ బ్రాండ్ నాయకురాలు ఆర్కే రోజా.. పరిస్తితి 'వాడిన రోజా'లా మారిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఆమెను సొంత పార్టీ నాయకులు మంత్రులే పట్టించుకోలేదని పెద్ద ఎత్తున కామెంట్లు హల్చల్ చేస్తున్నాయి. అందునా.. రాష్ట్రపతి పర్యటనలోనే రోజాకు తీరని అవమానం జరిగిందని తెలుస్తోంది. దీంతో ఫైర్ బ్రాండ్ జబర్దస్త్ రోజాకు పొలిటికల్ ఘుమఘుమలు తగ్గాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతకీ ఏం జరిగిందంటే.. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము.. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఏపీకి వచ్చారు. రెండు రోజుల పాటు పర్యటించారు. అయితే ఆమె ఒక ప్రాంతంలోనే కాకుండా రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో పర్యటించారు. విజయవాడ విశాఖ తిరుపతిలో సుడిగాలి పర్యటనలు చేశారు. ఈ క్రమంలో రాష్ట్రపతి వెంట గౌరవార్థం ఉండాల్సిందిగా సీఎం జగన్ ఆదేశాల మేరకు పర్యాటక మంత్రి ఆర్కే రోజా.. ఈ రెండు రోజులు రాష్ట్రపతి పర్యటనకే తన షెడ్యూల్ కేటాయించారు. దీంతో రోజా ఆదివారం సోమవారం కూడా రాష్ట్రపతి వెంటే ఉన్నారు. విజయవాడలో జరిగిన అన్ని కార్యక్రమాలు సహా విశాఖలో జరిగిన నేవీడే కార్యక్రమానికి కూడా రోజా హాజరయ్యారు. ఇక్కడ మంత్రిగా రోజాకు సమున్నత గౌరవమే దక్కింది. రాష్ట్రపతి గౌరవార్తం ఇచ్చిన విందులోనూ ఆమె పాల్గొని భోంచేశారు. అయితే ఎటొచ్చీ.. సీమ ప్రాంతంలోని తిరుపతి(రోజా సొంత జిల్లా కూడా)లో సోమవారం జరిగిన రాష్ట్రపతి పర్యటనలో మాత్రం రోజాకు ఊహించని షాక్ తగిలిందని అంటున్నారు. తిరుమలలో రాష్ట్రపతి శ్రీవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్బంగా ఆమెను ఆమె వెంట వచ్చిన కుటుంబ సభ్యురాలిని మాత్రమే లోపలికిపంపించి రోజాను తర్వాత పంపించారని అంటున్నారు. ఇక తర్వాత జరిగిన పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అసలు రోజాను ఎవరూ పట్టించుకోలేదు. దీనికి కారణం ఈ కార్యక్రమం అంతా కూడా రోజా ప్రత్యర్థిగా భావించే మరో మంత్రి వైసీపీ కీలక నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా జరగడమే. దీంతో రోజాను విశ్వవిద్యాలయంలో ఎవరూ పట్టించుకోకపోగా.. వేదికపై కూడా కూర్చునే అవకాశం ఇవ్వలేదు. దీంతో వేదిక కింద భాగంలో రెండో వరులో కూర్చున్నారు. ఇక తిరుపతి విమానాశ్రయంలో రాష్ట్రపతికి వీడ్కోలు పలికే కార్యక్రమంలోనూ రోజాకు ప్రాధాన్యం దక్కలేదని తెలుస్తోంది. ఆమె బదులు కార్యక్రమం అంతా కూడా మంత్రులు నారాయణ స్వామి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నడిపించారు. వీరిద్దరూ కూడా రోజాకు వ్యతిరేక వర్గంగానే ఉన్నారు. మొత్తానికి రోజాకు సొంత జిల్లాలోనే అవమానం జరిగిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## వైకాపా నేత రామశేషు దారుణహత్య

శ్రీకాకుళం శ్రీకాకుళం జిల్లా గార మండలం శ్రీకూర్మం గ్రామంలో వైస్ ఎంపిపి రామశేషు దారుణహత్యకు గురయ్యాడు. శ్రీకూర్మంలోని దువ్వుపేట వద్ద గుర్తు తెలియని వ్యక్తులు హత్యకు పాల్పడ్డారు. శ్రీకూర్మం నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న తన గ్యాస్ గోడౌన్ దగ్గరికి సుమారు 6 గంటల ప్రాంతంలో బరాటం రామశేషు హత్య జరిగింది. గ్యాస్ గోడౌన్ లోకి వెళ్లకమునుపే రోడ్డు పై వ్యక్తులు రామశేషు మెడను గుర్తు తెలియని ముగ్గరు వ్యక్తులు నరికినట్లు సమాచారం. నెంబర్ ప్లేట్ తీసి పల్సర్ బైక్ పై వచ్చి హత్య చేసినట్లు సమీప ప్రజలు చెబుతున్నారు. ముగ్గురు వ్యక్తులలో ఒకరు హెల్మెట్ పెట్టుకోగా మరో ఇద్దరు పూర్తిగా మొఖం కనిపించకుండా జాగ్రత్త పడ్డారని ప్రజలు అంటున్నారు.

## సమస్య అంతా యాప్ లు...

అనంతపురం, డిసెంబర్ 6, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బోధనేతర విధుల నుంచి టీచర్లను తప్పిస్తూ నిర్ణయం తీసుకుంది. చాలా కాలంగా టీచర్ల నుంచి ఈ డిమాండ్ వస్తోంది. ఎందుకంటే ప్రభుత్వానికి ఏ విషయంలో మ్యాన్ పవర్ అవసరమైనా టీచర్ల వైపే చూస్తుంది. వారికి అనేక రకాల విధులు ఇస్తూ ఉంటారు. ఇప్పుడు ఆ సమస్యను ప్రభుత్వం తొలగించింది. ఎంత వరకూ అమలు చేస్తారో అన్నదానిపై స్పష్టత లేదు .. ఎందుకంటే.. అత్యవసరమైతే వాడుకోవచ్చు అన్న క్లాజ్ ఆ నిబంధనల్లో ఉంది. అయితే ఉపాధ్యాయులు.. బోధన చెప్పడానికి సమయం లేకుండా చేస్తున్న యాప్‌ల గురించి ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు. యావ్‌ల సమస్యలను పరిష్కరించాలంటున్నారు. అసలు ఈ యాప్‌లు ఏంటి ? టీచర్లు ఎందుకు ఈ యాప్‌ల సమస్యను ఎక్కువగా చెబుతున్నారు? ఉపాధ్యాయులకు బోధనేతర పనులను మినహాయింపు పేరిట ఎన్నికల విధుల నుండి తప్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో యాప్‌లనూ చేర్చాలన్న డిమాండ్‌ను టీచర్లు చేస్తున్నారు. తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న యావ్‌లను కొనసాగించవద్దని కోరుతున్నా?. పాఠశాల విద్యలో ఉన్న యాప్‌లు ఏ శాఖలోనూ లేవు. బడికెళ్లగానే ముఖ ఆధారిత హాజరు నుండి విద్యార్థుల హాజరు, మానిటరింగ్, మధ్యాహ్నం భోజనం, నాడు-నేడు పనులు, కోడిగుడ్ల సైజులు చూసుకోవడం, బియ్యం లెక్కలు, మరుగుదొడ్ల ఫోటోలు తీయడం, విద్యా కానుక కిట్ల పంపిణీ వంటి పనులను అప్పగించింది. వీటికోసం 32 రకాల యాప్‌లను పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టింది. ఇందులో 16 యాప్‌లలో ప్రతి రోజూ ఉపాధ్యాయుడు నమోదు చేయాలి. సర్వర్లు, నెట్‌వర్క్ సమస్య వల్ల యాప్‌లో సమాచారం నమోదు చేయని వారికి కూడా విద్యాశాఖ షోకాజ్ నోటీసు ఇస్తోంది. దీంతో బోధన కంటే యాప్‌లతో కుస్తీ పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతీ టీచర్ విధుల్లోకి వచ్చిన తర్వాత పదహారు రకాల యాప్‌లను అప్ లోడ్ చేయాల్సి ఉంటుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. వీటి వల్ల కనీసం మూడు గంటల సమయం వృధా అవుతోందని అంటున్నారు. అదీ కూడా నెట్ వర్క్ బాగా ఉన్న చోటనే. ఎక్కడైనా నెట్ వర్క్ సరిగ్గా లేకపోతే ... ఇక ఆ యాప్‌లతో కుస్తీ పట్టడమే సరిపోతుంది. ప్రభుత్వం ఇష్టారీతిగా రుద్దిన యాప్‌ల వల్ల ప్రతిరోజూ భారాన్ని మోయాల్సివస్తోందని వాటి భారాన్ని తగ్గించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. వాటిని తగ్గిస్తే విద్యార్థులకు మెరుగైన విద్యనందించడానికి వీలవుతుందని అంటున్నారు. బోధనేతర విధులు స్కూల్స్ లేని సమయంలో ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా 'జనగణన', 'ఎన్నికలు' వంటివి

సెలవుల సమయంలోనే పెడతారు. వాటి నుంచి మినహాయింపునివ్వడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. యాప్ పనులకు మినహాయింపు ఇవ్వకపోతే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రధానంగా బడిలో బోధనేతర పనుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నారు. పాఠశాల ప్రారంభమైన నుంచి ముగిసే వరకు యాప్‌లతో బోధనేతర పనులను పాఠశాల విద్యాశాఖ రోజు ఉపాధ్యాయులకు అప్పగించకుండా చూడాలంటున్నారు. టీచర్లు ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నందునే.. వారిని ఎన్నికల విధుల నుంచి తప్పించడానికే.. బోధనేతర విధుల నుంచి మినహాయిపునస్తూ నిర్ణయం తీసుకున్నారన్న విమర్శలు వ్తున్నాయి. అలా కాదు.. నిజంగానే టీచర్ల సమస్యలను గుర్తించామని వారికి బోధన విధులు మాత్రమే ఉంచాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పదల్చుకుంటే.. యాప్‌ల విధులను తక్షణం తొలగించాలని కోరుతున్నారు. లేకపోతే.. ఎన్నికల విధులకు దూరం చేయడానికే నిర్ణయం తీసుకున్నారని భావించాల్సి వస్తుందంటున్నారు. మరి ప్రభుత్వం వీరి మొరను ఆలకిస్తుందా ?

## రోడ్డెక్కిన రైతులు..దిగొచ్చిన అధికారులు

రాజానగరం తూర్పుగోదావరి జిల్లా రాజనగరం నియోజకవర్గం కోరుకొండలో మెయిన్ రోడ్డుపై రైతులు ఆందోళనకు దిగారు. రైతుల పండించిన ధాన్యాన్ని ఇటు సచివాలయ సిబ్బంది ,అటు రైస్ మిల్లర్లు ఏదో సాకుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. జనసేన రాజానగరం నాయకులు బత్తుల బలరామకృష్ణ మద్దతు తెలపడంతో జనసైనికులు రోడ్డుమీద బైఠాయించారు. రైతుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకోవడం ఎంతవరకు కరెక్ట్ ప్రభుత్వ పనితీరు రోడ్డుమీద పరిస్థితి నెలకొంది అంటూ ప్రభుత్వంపై బత్తుల బలరామకృష్ణ మండిపడ్డారు. రైతుల ఆందోళనతో అధికారులు దిగొచ్చారు. అందోళన నేపథ్యంలో ట్రాఫిక్ సుమారు గంటపాటు నిలిచిపోయింది. చివరకు ధికారుల హామీతో రైతులు ఆందోళన విరమించారు

## కృష్ణాపురంలో విషాద ఛాయలు

పామర్రు ప్రేమోన్మాది దాడిలో హత్యకు గురైన వైద్య విద్యార్థిని స్వగ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. తపస్వి మరణ వార్త తాత,నాయనమ్మలు విని కుప్పకూలిపోయారు. అభం శుభం తెలియని తన మనుమరాలిని కర్కశంగా ఎలా చంపగలిగాడంటూ తాత,నానమ్మ విన్నమనేని గోపాలకృష్ణరావు, బేబిలు ఆవేదన వ్యక్తం చేసారు. మృతురాలు వైద్య విద్యార్థిని స్వగ్రామం పమిడిముక్కల మండలం కృష్ణాపురం. డాక్టర్ గా తిరిగి వస్తుందనుకుంటే , ఇలా జరగడం బాధాకరమని గ్రామస్తుల ఆవేదన. ముంబైలోని ఓ కార్పొరేట్ కంపెనీలో సీఈవోగా తపస్వి తండ్రి పని చేస్తున్నారు.

## వాహనాలు ఢీకొని ఒకరు మృతి

ఒంగోలు ప్రకాశం జిల్లా కొమరోలు మండలం ఎర్రపల్లె గ్రామ సమీపంలోని అమరావతి కడప రాష్ట్రీయ రహదారిపై రోడ్డు ప్రమా జరిగింది. మంచు కారణంగా రహదారి కనిపించకపోవడంతో ప్రమాదం చోటు చేసుకుంది. టిప్పర్, లారీ, ఒక ప్రైవేట్ ట్రావెల్స్ వాహనం, స్కార్పియో వాహనాలు ఢీకొన్నాయి. ఘటనలో ఒకరు మృతి చెందారు. మరో ముగ్గరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుడు కొమరోలుకు చెందిన నారాయణ రెడ్డిగా గుర్తించారు. గాయపడ్డ వారిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. .

## గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గుణ

అరకులోయ మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పెదలబుడు పంచాయతీ పానిరంగని గ్రామ ప్రజలను నేరుగా వారి గడపల వద్దనే కలుసుకుని వారు పొందినటువంటి సంక్షేమ పథకాలను తెలిపి, వారికి అవసరమైన సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దీవించమని కోరుతూ ప్రజలందరి వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు తీసుకుంటున్న అరకు శాసన సభ్యులు ఫాల్గుణ పేదల బ్రతుకులు మార్చిన ప్రజలందరి ప్రభుత్వం మనది గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమము ద్వారా ప్రజలకు మరింత చేరువ అవుతున్నామని వారి బాగోగులు స్వయంగా తెలుసుకునీ పరిష్కరించే అవకాశం ఇదని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులుతో అరకులోయ మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మండల వైసీపీ నాయకులు ఎంపీపీ ఉషారాణి ఎంపిటిసి ఎల్.బి భీమరాజు సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షుడు పాడి రమేష్ మాజీ అధికార ప్రతినిధి శెట్టి అప్పలు ఎల్బీ కిరణ్ మండల అధికారులు గ్రామ సచివాలయము సిబ్బంది గ్రామ వార్డు వాలంటీర్లు మహిళలు తదితరులు అనేకమంది పాల్గొన్నారు..

## ప్రకాశం వైసీపీలో లుకలుకలు



ఒంగోలు, డిసెంబర్ 6, ఉమ్మడి ప్రకాశం జిల్లా.. ప్రస్తుతం బాపట్ల జిల్లాలోని చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్దులు కరణం బలరాం.. ఏలూరి సాంబశివరావులు గెలిచారు. తర్వాత కరణం బలరాం వైసీపీకి మద్దతుగా నిలిచారు. ఆయన కుమారుడు కరణం వెంకటేష్ వైసీపీలో చేరారు. చీరాల వైసీపీ ఇంచార్జ్ గా కరణం వెంకటేష్ కు భాద్యతలు అప్పగించారు.. నియోజకవర్గంలో ఆయనే గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించాలని సీఎం జగన్ స్పష్టం చేయటంతో వచ్చే ఎన్నికల్లో వెంకటేష్ చీరాల నుంచి పోటీ చేస్తారని ప్రచారం నడుస్తోంది. 2019 ఎన్నికల్లో వైసీపీ తరఫున చీరాలలో పోటీ చేసిన ఆమంచి కృష్ణమోహన్ టీడీపీ అభ్యర్ధి కరణం బలరాంపై ఓడారు. అయినప్పటికీ వైసీపీ అధికారంలోకి రావటంతో చీరాలలో అన్నీ తానై నడిపించారు. కరణం చేరికతో ఆమంచిని పర్చూరులో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని అధినేత సంకేతాలు ఇచ్చారు. రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలు కావటంతో.. పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరిను ఢీకొనాలంటే.. అందుకు ఆమంచే కరెక్ట్ అని భావిస్తున్నారట. పర్చూరు నియోజకవర్గంలోని చిన్నగంజాం, ఇంకొల్లు, పర్చూరు మండలాలతోపాటు మార్టూరు మండలంలో ఇప్పటికే ఆమంచికి అనుచరగణం ఉంది. ఇప్పటి వరకూ పర్చూరు ఇంచార్జ్ గా ఉన్న రావి రామనాథంబాబు అధిష్టానం ఏదో ఒక నిర్ణయం తీసుకునే వరకూ తన పని తాను చేసుకుపోదామన్న ఆలోచనలో ఉన్నారట. గత ఎన్నికల్లో కప్పదాటు వైఖరితో రావి చర్చల్లో ఉన్నారు. ఇటీవల వైసీపీ సీనియర్ నేత సజ్జలతో భేటీ అయ్యారు ఆమంచి. ఆపై తన నివాసంలో ముఖ్య అనుచరులతో సమావేశం అయ్యారట మాజీ ఎమ్మెల్యే. పర్చూరు విషయంలో వారి నుంచి కూడా సానుకూల స్పందన రావడంతో.. వెళ్లి సీఎం జగన్‌ను కలిసి మాట్లాడారట. తాను పర్చూరు వెళ్లాలంటే ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జిల్లాల సమన్వయకర్తగా ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి తన సెగ్మెంట్‌లో వేలు పెట్టకూడదని కోరారట. ఏ విషయం ఉన్నా పార్టీ హైకమాండ్‌తో తాను నేరుగా టచ్‌లో ఉంటానని చెప్పారట ఆమంచి. ఇప్పటికే చీరాల వైసీపీలోకి కరణం బలరాంను తీసుకువచ్చి తనకు ఇబ్బందికర పరిణమాలను బాలినేనే సృష్టించారనే ఫీలింగ్‌లో ఆమంచి ఉన్నారట. అదే బాలినేని కనుసన్నలలో పనిచేయాలంటే భవిష్యత్‌పై భరోసా ఉండబోదనే అభిప్రాయం వ్యక్తం చేశారట. ఆది నిష్టూరం కన్నా అంత్య నిష్టూరమే మేలని భావించారట ఆమంచి. తాజాగా బాలినేని శ్రీనివాసరెడ్డికి ప్రకాశం, బాపట్ల జిల్లాల భాద్యతలు తొలగించి తిరుపతి, కడప కేటాయించటంతో ఆమంచి పర్చూరు నియోజకవర్గ బాధ్యతలు తీసుకోవటం లాంచన ప్రాయమేనన్న టాక్ మొదలైంది. పర్చూరుకు వెళితే బలరాం సహకారం.. ఆమంచి చాణక్యంతో రెండు నియోజకవర్గాల్లో పార్టీ పట్టు పెంచుకోవచ్చునని అంచనా వేస్తుందట వైసీపీ అధిష్టానం. అన్నీ సమస్యలు పరిష్కారమయ్యాక సీఎంతో జగన్‌తో భేటీ అవుతారని భావిస్తున్నారట ఆమంచి అభిమానులు. మరి? ఆచితూచి నిర్ణయాలు తీసుకునే ఆమంచి పర్చూరు ఆఫర్‌ను ఆమోదిస్తారా.. తన రాజకీయంతో పెనవేసుకుపోయిన చీరాలను వీడతారా అనేది కాలమే చెప్పాలి.

## బడుగు బలహీన వర్గాల దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

బద్వేలు దళిత, బడుగు, బలహీన వర్గాల దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ భాష కొని యాడారు రాజ్యాంగ నిర్మాణ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో కుల అసమానతలను పోగొట్టేందుకు తీవ్రంగా కృషి చేశారన్నారు రాజ్యాంగంలో బడుగు, బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించి వారు సగర్వంగా తలెత్తుకొని ఎందుకు హక్కులు కల్పించిన ఘనత ఆయనదన్నారు నేడు అందరికీ ఓటు హక్కు కల్పించి దేశ సార్వభౌమాధికారం కాపాడడంలో ప్రతి పౌరునికి కు కల్పించిన ఘనత ఆయనదే అన్నారు అటువంటి మహనీయుని అడుగుజాడల్లో అందరము నడవాలని భారత జాతి ఆయనను ఎన్నటికీ మరవకూడదని తెలిపారు కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వాల్తాటి దానం, మాజీ కౌన్సిలర్ వం కె ల సుబ్బరాయుడు' సుబ్బారెడ్డి, సింగరయ్య మనోజ్, మారయ్య' గురు శేఖర్, మోష, అబ్దుల్ సలాం, రవి తదితరులు పాల్గొన్నారు,



## హోంగార్డ్ సేవలు ప్రశంసనీయం...



చిత్తూరు 60వ హోంగార్డుల ఆవిర్భవ దినోత్సవం కార్యక్రమంను ఏఆర్ పోలీసు పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్ పి వై.రిశాంత్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్ ను పరిశీలించి హోంగార్డుల ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటిలలో విజేతలైన వారికి, హోంగార్డ్ విధుల్లో ప్రతిభ కనబరచిన హోంగార్డ్ లకు సర్టిఫికెట్స్, మొమెంటోలు బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ మన దేశంలో హోం గార్డ్ వ్యవస్థ 1946 సంవత్సరంలోనే ప్రారంభం అయ్యిందని ఆ తర్వాత 1963 వ సంవత్సరంలో డిసెంబర్ 6 వ తేదీన ఈ వ్యవస్థ బాధ్యతాయుతమైన పౌరులు సమాజానికి స్వచ్ఛంధ సేవ చేయు కొరకు పురుడు పోసుకుందని తెలిపారు. ఈ హోంగార్డ్ వ్యవస్థ స్వచ్ఛంధ సేవ దృక్పధంతో ఏర్పడినది, కమ్యూనిటీ పోలీసింగ్ లో ఒక భాగం అని, హోంగార్డ్స్ ప్రజలకి పోలీసులకి వారధులుగా పని చేయాలని

**హోంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి**
**- వై. రిశాంత్ రెడ్డి**
**60వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన చిత్తూరు జిల్లా పోలీసులు**

తెలిపారు. పోలీసులతో పాటు ఏమాత్రం తీసిపోని విధంగా హోంగార్డులు సేవలు అందిస్తుండటం అభినందనీయమన్నారు. పోలీసుశాఖ క్రమశిక్షణకు మారు పేరని... నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు కొనసాగాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో అంకితభావంతో పని చేయాలన్నారు. అవినీతికి దూరంగా ఉండాలన్నారు. చిత్తూరు జిల్లాలో శాంతి భద్రతల కోసం 661 మంది హోంగార్డ్స్ విధులను నిర్వహిస్తున్నాట్లు. వీరితో పాటు 227 హోంగార్డ్స్ వివిధ విభాగాల నందు డెప్యుటేషన్ మీద పని చేస్తున్నారని తెలుపుతూ హోంగార్డ్స్ పోలీసు వారితో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణలో మరియు నేరాలను ఆరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటున్నారని, హోంగార్డ్స్ రాష్ట్రములో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, పండుగలు, వి.ఐ.పి. ఑ వి.వి.ఐ.పి. పర్యటనలకు వచ్చు సందర్భములలో పోలీసులకు వారి యొక్క సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, హోంగార్డ్స్ రైసింగ్ డే సందర్భంగా ప్రదర్శించిన పెరేడ్ అద్భుతంగా వుందని అభినందిస్తూ హోంగార్డ్స్ అందరికి శుభాభినందనలు తెలియజేస్తూ, వారికొరకు చిత్తూరు పోలీసు శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న పలు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చిత్తూరు జిల్లా నందు హోంగార్డ్స్ బెనిఫిట్ ఫండ్ ను సహాయంతో ఎవరైనా హోంగార్డ్స్ గాయపడిన రూ 30,000, మరణించినా తక్షణ సహాయంగా రూ 4 లక్షలు మరియు వారు రిటైర్ అవుతున్నప్పుడు రూ 4 లక్ష రూపాయలతో కానుకలు ఇచ్చి ఘనంగా సన్మానించి పంపుతున్నాం.

# బద్వేల్ లో ఇప్పటికీ రాజ్యమేలుతున్న నకిలీ ఇంటి పట్టాలు

## నకిలీ అనుబంధ పత్రాలువాటిని అడ్డుపెట్టుకొని నిర్మాణాలు



బద్వేలు , బద్వేల్ లో నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు ఇప్పటికీ రాజ్యమేలుతున్నాయి మొన్నటి వరకు నిశ్శబ్దంగా ఉన్న అక్రమార్కులు ఇప్పుడు చెలరేగిపోతున్నారు బద్వేల్ లో నకిలీ ఇంటి పట్టాలకు నకిలీ అనుబంధ పత్రాలకు అడ్డుకట్ట పడిందని అందరూ భావించారు కానీ అందుకు విరుద్ధంగా ఇప్పుడు జరుగుతుంది ఆర్డీవో గా ఆకుల వెంకటరమణ బాధ్యతలు స్వీకరించిన తర్వాత నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలపై పూర్తిగా దృష్టి సారించి వాటిని కొంతవరకు అరికట్టగలిగారు ఇటువంటి వాటిని తయారు చేస్తున్న దాదాపు 26 మంది పై పోలీసులు కేసు నమోదు చేసి వారిలో కొంతమందిని అరెస్ట్ చేశారు మరి కొంతమంది బెయిల్ పై ఉన్నారు మైదుకూరు డిఎస్పి వంశీధర్ గౌడ్ బద్వేల్ అర్బన్ రూరల్ సిఐలు వెంకటేశ్వర్లు హనుమంతు నాయక్ ఎస్సైలు శ్రీకాంత్ కత్తి వెంకటరమణ చంద్రశేఖర్ ఈ విషయంలో కీలక పాత్ర పోషించారు ఇప్పటికీ వారి దృష్టి నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు తయారుచేసి వారి పైన భూములకబ్జాలు చేసే వారి పైన ఉంది తాజాగా బద్వేలు పట్టణంలో ఆర్డిఓ నివాసం ఉంటున్న ఇంటికి అతి సమీపంలో కబ్జాదారులు నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు అడ్డుపెట్టుకొని నిర్మాణ పనులు చేస్తున్నారు పూర్వపు చెన్నంపల్లి పంచాయతీసర్వే నంబర్ 1779/1 లో గత పది రోజులుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఈ సర్వే నెంబర్లు బద్వేల్ రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి ఇంటి పట్టాలు అనుబంధ పత్రాలు ఇవ్వలేదు ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులే చెబుతున్నారు మండలంలో పనిచేస్తున్న కొంతమంది వీఆర్వోలు వీఆర్ఏలు పంచాయతీ కార్యదర్శులు నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు సృష్టించి కజ్జాదారులకు లక్షల రూపాయలకు విక్రయించినట్లు తెలిసింది గతంలో బద్వేల్ మండల చెన్నంపల్లి విఆర్ఓ గా పనిచేసిన సుధాకర్ ఈ విషయంలో కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి అతని మీద అనేక ఆరోపణలు రావడంతో బద్వేల్ మండల రెవిన్యూ అధికారి మల్లికార్జున్ రెడ్డి తీవ్రంగా మందలించారు కానీ అతని పద్ధతిలో ఏమాత్రం మార్పు రాకపోవడం విచారకరం అతని

**ఆర్డిఓ ఆకుల వెంకటరమణ నివాసముంటున్న ఇంటికి అతి సమీపంలోనే అక్రమ నిర్మాణాలుఅక్రమ నిర్మాణాల్లో అధికార పార్టీ పెద్దల పాత్ర**

గురించి ఆర్డిఓ దృష్టికి రావడంతో తీరు వెంగలాపురంకు బదిలీ చేశారు అయినప్పటికీ వీఆర్వో సుధాకర్ ఇప్పటికీ చెన్నంపల్లె పంచాయతీపై పెత్తనం చేయిస్తుంటాడు గతంలో ఎలాంటి ఆరోపణలు వచ్చాయో ఇప్పుడు అంతకుమించి వస్తున్నాయి అన్ని అనుమతులతో ఎవరైనా ఆ పంచాయతీలో ఇంటి నిర్మాణాలు చేస్తుంటే అక్కడి వెళ్లి బెదిరించడం డబ్బులు గుంజడం ఆర్డిఓ ఎమ్మార్వో పేర్లు వాడుకోవడం రివాజుగా విఆర్ఓ సుధాకర్ కు మారింది అతని తోడుగా మరో విఆర్ఓ ఒక మహిళా ఉద్యోగి ఉన్నట్టు సమాచారం వాటాలు పంచుకోవడంలో ఈ ముగ్గురు మధ్య తేడాలు రావడంతో గతంలో వీరు జుట్టు జుట్టు పట్టుకొని కొట్టుకున్నారు ఈ విషయం ఇప్పటికీ హాట్ టాపిక్ గా ఉంది ఆర్డిఓ ఆకుల వెంకటరమణా దృష్టి కూడా ఈ విషయం వచ్చినట్లు సమాచారం విఆర్ఓ సుధాకర్ అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపితే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయి ఆక్రమణలకు చెక్కు పెట్టండిఆర్డీవోకు బాధితుల వినతిబద్వేల్ పట్టణం మునుపటి చెన్నంపల్లి పంచాయతీ సర్వేనెంబర్ 1779/1 లో నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రలతో నిర్మాణం జరుగుతున్న వాటిని రెవెన్యూ అధికారులు కూల్చివేయాలని బాధితులు కోరుతున్నారు ఈ విషయంలో ఆర్డిఓ ఆకుల వెంకటరమణ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు కోరారు అధికారి పార్టీ చెందిన ఒక వ్యక్తి నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలతో దాదాపు ఆరు కట్టడాలు నిర్మించినట్లు సమాచారం ఏడు సెంట్ల స్థలంలో నకిలీ అనుబంధ పత్రాలతో నిర్మాణం చేసినట్లు సమాచారం ఈ విషయాన్ని స్థానికులే చెబుతున్నారు మరి ఆర్డిఓ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి









# అంబేద్కర్ గారి వర్ధంతి వేడుకలు ఘనంగా...



నందికొట్కూరు, డిసెంబర్ 7 భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను నందికొట్కూరు మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ కిషోర్ బాబు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నందికొట్కూరు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది. కమిషనర్ కిషోర్ బాబు మంగళవారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకల సందర్భంగా నందికొట్కూర్ పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నందికొట్కూరు ఎస్సీ సెల్ అధ్యక్షులు బోల్లెద్దుల రామకృష్ణ. మున్సిపల్ కమిషనర్ కిషోర్ బాబు మంగళవారం నాడు 12.30 గంటలకు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. వైఎస్ఆర్సిపి పార్టీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో భారతరత్న భారత రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 66వ వర్ధంతి సందర్భంగా. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో, కౌన్సలర్లు చాంద్ భాషా. నాయబ్. మున్సిపల్ సిబ్బంది. ఆర్ వో విజయలక్ష్మి. రంగన్న. ప్రసాద్. వైసిపి నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి వేడుకలను మున్సిపల్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో రాణించాలి.

### ఓర్వకల్ సర్పంచ్ అనూష

ఓర్వకల్లు డిసెంబర్ 06 నన్నూరు లోగల బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్లో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఓర్వకల్లు సర్పంచ్ తోట అనూష క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మంచి ఉపయోగాలు ఉంటాయని దానితోపాటు క్రమశిక్షణతో అలవర్చుకుంటారని ఆమె పేర్కొన్నారు . తాను కూడా చదువుకునే రోజుల్లో రోలర్ స్కేటింగ్ హాకీ విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో ఆడిన అనుభవం ఉందని తనకు క్రీడలు అంటే ఎంతో ఇష్టమని తెలిపారు .సాఫ్ట్ టెన్నిస్ ప్రస్తుతం ఎంతో అభివృద్ధి చెందినదని అందులో రాణిస్తే మనిషి భవిష్యత్తు కి పాటలు వేసుకుంటారని తెలిపారు.ఇలాంటి క్రీడలను గ్రామాల్లో నిర్వహిస్తే క్రీడలు ఇంకా గ్రామాలెవలకు విస్తరిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ ప్రసంగిస్తూ, సాఫ్ట్ టెన్నిస్ క్రీడా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో ప్రాచుర్యం పొందినదని కర్నూల్ లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం ఇది రెండో సారిని తెలిపారు. తాను జాతీయ క్రీడలకు సాఫ్ట్ టెన్నిస్ జట్టును తీసుకెళ్లినట్టు వివరించారు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ తో గుర్తింపు పొందినదని తెలిపారు. అలాగే



ఇక్కడ ప్రతిభ కనిపించిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి త్వరలో గుజరాత్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జోసఫ్ లక్ష్మయ్య బిర్లా ఓపెన్ మైండ్ ప్రిన్సిపల్ జస్మిత్ డైరెక్టర్ మల్లికార్జున కోశాధికారి అబ్దుల్ కరీం వైస్ ప్రెసిడెంట్ రేవంత్ పోటీల నిర్వహకుడు నవీన్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.


## బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 66వ వర్ధంతి సందర్భంగా, ఘనంగా నివాళులు బిఎస్పి


ఎమ్మిగనూరు పట్టణం లో స్థానిక డిసెంబర్ 6 మంగళవారం రోజు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 66వ వర్ధంతి సందర్భంగా ఎమ్మిగనూరు నియోజవర్గ అధ్యక్షులు ఆరకంటే నాగరాజు గారి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ మన మధ్య భౌతికంగా లేకపోయినప్పటికీ మహనీయులు అంబేద్కర్ భారతదేశ బహుజన గుండెల్లో ఇంకా బతికే ఉన్నాడని ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి విద్య స్వేచ్ఛ సమానత్వం ఓటు హక్కు ఇచ్చి ఓటు చైతన్యమై రాజ్యాధికారం సాధించి చట్టసభల్లోకి వెళ్లాలని రాజ్యాధికారంతోనే బహుజనుల అన్ని సమస్యలకు పరిష్కారమని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని సాధించడానికి బిఎస్పి పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరం బహుజన సమాజ్ పార్టీ నీ బెహన్ కుమారి మాయావతి గారిని నాలుగు సార్లు ముఖ్యమంత్రి నీ చేశారు బహుజనులకు బీఎస్పీ తోనే అభివృద్ధి సాధ్యమని రాజ్యాధికారం సాధించినప్పుడే మహనీయులకు నిజమైన నివాళులర్పించిన



వాళ్ళమనీ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజవర్గ ఇన్చార్జి జీ సామేలు , అసెంబ్లీ అధ్యక్షులు వాల్మీకి రవికుమార్, ఎమ్మిగనూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు బంగారప్ప , మండల అధ్యక్షులు ఆరేకంటి యాకోబు అడ్వకేట్ జి ప్రసాద్ ,బాలు , ఏసేపు స్వామిదాసు , ఆనంద్ పాల్గొన్నారు.

# మహేష్ - జక్కన్న ప్రాజెక్ట్ కు టైమ్ సెట్టయిందా?





'బాహుబలి' వంటి సంచలన సినిమాతో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించారు రాజమౌళి. ఈ మూవీతో ఇండియన్ సినిమాలో లార్జర్ దెన్ లైఫ్ సినిమాలకు మరింత ఊతమిచ్చారు. రాజమౌళి అందించిన స్ఫూర్తితో ప్రస్తుతం తేశ వ్యాప్తంగా సినిమాల నిర్మాణ శైలి పూర్తిగా మారిపోయింది. దీంతో చాలా మంది లార్జర్ స్కేల్ లో పాన్ ఇండియా సినిమాలకు శ్రీకారం చుట్టడం మొదలు పెట్టారు. 'బాహుబలి' సిరీస్ సినిమాల తరువాత ా ా రాజమౌళి తో ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా వండర్స్ క్రియేట్ చేస్తోంది.పలు అంతర్జాతీయ వేదికలపై రాజమౌళిని మరింత పాపులర్ చేస్తూ పలు అవార్డుల్ని దక్కించుకుంటోంది. రీసెంట్ గా రాజమౌళికి న్యూయార్క్ ఫిల్మ్ క్రిటిక్స్ సర్కిల్ అవార్డ్ 2022 కు గానూ రాజమౌళికి ఉత్తమ దర్శకుడిగా అవార్డు దక్కిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జరగనున్న ఆస్కార్ అకాడమీ అవార్డుల్లోనూ నామినేట్ కావాలని రాజమౌళి విశ్వప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా వుంటే ఈ మూవీ తరువాత రాజమౌళి సూపర్ స్టార్ మహేష్ బాబుతో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో ఓ భారీ అడ్వెంచరస్ మూవీని తెరపైకి తీసుకురాబోతున్నారు.ఈ ప్రాజెక్ట్ కోసం మహేష్ అభిమానులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా వున్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఇండియానా జోన్స్' స్ఫూర్తితో జక్కన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ ని తెరపైకి తీసుకురానున్నారట. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో సాగే ఈ మూవీకి ప్రముఖ రచయిత రాజమౌళి ఫాదర్ వి.విజయేంద్ర ప్రసాద్ కథ అందిస్తున్నారు. రీసెంట్ గా ఈ మూవీ స్టోరీపై ఈ ప్రాజెక్ట్ పై ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు. ఇలాంటి కథతో సినిమా చేయాలని రాజమౌళి కొంత కాలంగా ఎదురు చూస్తున్నాడని స్పష్టం చేశారు.అంతే కాకుండా ఈ కథకు మహేష్ బాబు లాంటి నటుడు యాప్ట్ అని అందుకే ఈ కథని తనతో చేయబోతున్నామన్నారు. మహేష్ ఇంటెన్సిటీ వున్న యాక్టర్. తను నటించిన సినిమాలు చూస్తే చాలా ఇంటెన్సిటీ కనిపిస్తుందని ఈ కథకు మహేష్ సరిగ్గా సరిపోతారని తనని ఎంచుకున్నామన్నారు. తనని దృష్టిలో పెట్టుకునే ఈ కథ రాశానన్నారు. అంతే కాకుండా ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా వున్న ఎన్నో ప్రదేశాల్లో షూట్ చేయాలనుకుంటున్నామని తెలిపారు.ఇదే సందర్భంగా ఈ మూవీని ఎప్పుడు సెట్స్ పైకి తీసుకెళ్లబోయే టైమ్ ని చెప్పేశారు. 2023 జూన్ లో ఈ మూవీని సెట్స్ పైకి తీసుకెళుతున్నారట. పాన్ వరల్డ్ స్థాయిలో ఫారెస్ట్ అడ్వెంచర్గా ఈ మూవీని రాజమౌళి డిజైన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ మూవీ కోసం రాజమౌళి భారీ స్థాయిలో హాలీవుడ్ మేకర్స్ ని రంగంలోకి దించే అవకాశం వుందని ఇన్ సైడ్ టాక్.

# పబ్లిక్ డిమాండ్ : హిట్ 3లో కిల్లర్ గా తను వుండాల్సిందే?

ఇన్వెస్టిగేటివ్ మర్డర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన 'హిట్' మంచి విజయాన్ని సాధించింది. హీరోగా విశ్వక్ సేన్ లోని కొత్త కోణాన్ని ఆవిష్కరించి తనలో వున్న నటుడిని పరిచయం చేసింది. దీంతో ఈ మూవీకి సీక్వెల్ రానున్నాయంటూ అప్పట్లోనే మేకర్స్ అనౌన్స్ చేయడంతో ఈ సీక్వెల్స్ పై ప్రేక్షకుల్లో ఆసక్తి మొదలైంది. అనుకున్నట్టుగానే 'హిట్'కు ఫ్రాంచైజీగా 'హిట్ ది సెకండ్ కేస్' ని తెరపైకి తీసుకొచ్చారు. అడివి శేష్ పవర్ ఫుల్ కాప్ కెడీగా నటించిన ఈ మూవీ ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది.ఫస్ట్ డే ఫస్ట్ షోతో పాజిటివ్ టాక్ ని సొంతం చేసుకుంటూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 2న భారీ స్థాయిలో హీరో నేచురల్ స్టార్ నాని ఈ మూవీని రిలీజ్ చేశారు. అనుకున్న దానికి మించి విడుదలైన అన్ని ఏరియాల నుంచి సూపర్



హిట్ టాక్ ని సొంతం చేసుకుంటూ రికార్డు స్థాయిలో వసూళ్లని రాబడుతోంది. ఫస్ట్ డే ప్రపంచ వ్యాప్తంగా రూ.11 కోట్లకు మించి వసూళ్లని రాబట్టిన ఈ మూవీ రూ. 28. 1 కోట్ల గ్రాస్ ని ప్రపంచ వ్యాప్తంగా రాబట్టి బ్లాక్ బస్టర్ అనిపించుకుంటోంది.'మేజర్' తరువాత ఈ స్థాయిలో వసూళ్లని రాబట్టిన అడివి శేష్ మూవీగా 'హిట్ 2' సరికొత్త రికార్డుని సొంతం చేసుకోవడంతో రానున్న రోజుల్లో ఈ మూవీ మరింతగా వసూళ్లని రాబట్టడం ఖాయం అని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. తాజాగా మేకర్స్ విడుదల చేసిన వసూళ్లని బట్టి 'హిట్ 2' మండే టెస్ట్ ని విజయవంతంగా పాస్ అయిందని బ్రేక్ ఈవెన్ ని కూడా సాధించిందని చెబుతున్నారు. ఇదిలా వుంటే ఈ మూవీ ఎండింగ్ లో నేచురల్ స్టార్ నాని రూత్ లెస్ పోలీస్ ఆఫీసర్ గా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే.నాని ఎంట్రీ ఇవ్వడంతో 'హిట్ 3' నానిపై నడుస్తుందని క్లారిటీ ఇచ్చేశారు. అయితే ఇప్పటి వరకు విడుదలైన రెండు సినిమాల్లోనూ సీరియల్ కిల్లర్ పాత్రలో జెంట్స్ కనిపించడం.. అమ్మాయిలని మర్డర్ లు చేయడం చూపించారు. 'హిట్ 2'లో అయితే మరింత క్రుయల్ గా సైకో కిల్లర్ ప్రవర్తించడం.. అమ్మాయిలని ముక్కలు గా చేసి శరీర భాగాలని చూపించిన తీరు ఒళ్లు గగుర్పొడిచేలా వుంది. అయితే ఈ సినిమాని చూసిన లేడీ ఫ్యాన్స్ చాలా మంది కొత్త డిమాండ్ ని తెరపైకి తీసుకొస్తున్నారు.హిట్ 2 సినిమాతో మళ్లీ ఈ టీమ్ హిట్టు కొట్టేసింది. ఎప్పుడు తప్పులు అమ్మాయిలు మాత్రమే చేస్తారా?..అబ్బాయిలు చేయరా?..సీరియల్ సైకో కిల్లర్స్ అబ్బాయిలే వుంటారా?.. అమ్మాయిలు వుండరా?.. 'హిట్ 3' లో మాత్రం సీరియల్ కిల్లర్ గా అమ్మాయి మాత్రమే వుండాలి. అబ్బాయిల్ని మర్డర్లు చేయాలి. అబ్బాయిలందరు సైకోలు.. అమ్మాయిలంతా మంచి వాళ్లు.. హిట్ 3 లో అబ్బాయిలంతా చనిపోవాలి.. అమ్మాయిలు వారిని దారుణంగా హత్య చేయాలి. ఈ పాత్రలో రంగమ్మత్త అనసూయ నటించాలని డిమాండ్ చేస్తున్నారు. మరి హిట్ 3 కోసం నాని పబ్లిక్ డిమాండ్ ని పరిగణలోకి తీసుకుని అనసూయతో సీరియల్ కిల్లర్ పాత్ర చేయిస్తారా? వవేచి చూడాల్సిందే.

# ఒకప్పటి లవర్ బాయ్.. మళ్ళీ రావచ్చుగా



చైల్డ్ ఆర్టిస్ట్ గా కొంతమంది అగ్ర హీరోలతో కలిసి నటించిన హీరో తరుణ్ తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపును అందుకున్న విషయం తెలిసిందే. ఇక అతను హీరోగా కెరీర్ మొదలుపెట్టిన కొత్తలోనే బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు వచ్చాయి. ముఖ్యంగా నువ్వే కావాలి సినిమా అయితే అప్పట్లో చిన్న సినిమాల్లో అత్యధిక ప్రాఫిట్ అందించిన వాటిలో ఒకటిగా నిలిచింది.అంతేకాకుండా మరికొన్ని సినిమాలు కూడా అతనికి బ్యాక్ టు బ్యాక్ మంచి బూస్ట్ ఇచ్చాయి. చూస్తుండగానే తరుణ్ లవర్ బాయ్ గా ఒక రేంజ్ కు వెళ్ళిపోయాడు. అతనితో సినిమాలు చేసేందుకు నిర్మాతలు ఇంటి చుట్టూ క్యూ కట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి.అయితే కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కాబట్టి అతను కూడా డిజాస్టర్ సినిమాలతో కొంచెం ఇబ్బంది పడాల్సి వచ్చింది. కొంత కాలం తర్వాత గ్యాప్ ఇచ్చి మళ్ళీ రీస్టార్ట్ చేసినప్పటికీ కూడా వర్కౌట్ కాలేదు.ఇక ప్రస్తుతం అతను తన వ్యాపారాలతోనే బిజీగా ఉన్నాడు. ఇక తరుణ్ కు మధ్యలో బిగ్ బాస్ లో ఆఫర్ వచ్చినట్లు కొన్ని వార్తలు కూడా వచ్చాయి. కానీ అందులో నిజం లేదు అని అతను క్లారిటీ ఇచ్చాడు. ఇక సోషల్ మీడియాలో తరుణ్ అప్పుడప్పుడు కాస్త చురుగ్గా కనిపిస్తున్నాడు. తన రెగ్యులర్ లైఫ్ కు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటున్నాడు.రీసెంట్ గా అతను స్టైలిష్ లుక్ లో కనిపించిన ఒక ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నాడు. ఇక ఆ ఫోటో చూసిన ఫ్యాన్స్ ఒకప్పటి లవర్ బాయ్ కు క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు అని మళ్లీ సినిమాలోకి రావచ్చుగా అని అడుగుతున్నారు. తరుణ్ కూడా మళ్లీ కెరీర్ స్టార్ట్ చేయాలని అనుకుంటున్నాడు కానీ నేటి తరం వారికి నచ్చే విధంగా సరైన కంటెంట్ అయితే అతనికే దొరకడం లేదు.

# జిమ్‌కు వెళ్లాలన్న మూడూ, ఉత్సాహం లేదా.. ఇలా చేయండి అయితే

ఫిట్‌గా ఉండటం ఎవరి ఇష్టం ఉండదు? ప్రతి ఒక్కరికీ మంచి ఫిజిక్‌ను సొంతం చేసుకోవాలని ఉంటుంది. కానీ దాని కోసం పట్టుదలగా శ్రమించలేరు. కొంతమంది జిమ్‌లో జాయిన్ అవుతారు. ఓ వారం పాటు కరెక్ట్ టైంకే వెళ్తారు. తర్వాత నొప్పులను కారణంగా చూపి, లేదంటే ఇతర కారణాలతో జిమ్‌కు వెళ్లడం మానేస్తుంటారు. ఇలా జిమ్‌కు ఫీజు కట్టి వెళ్లకుండా ఎగ్గొట్టిన వారు చాలా మందే ఉంటారు.శారీరక ఫిట్‌నెస్ ఒక్క రోజులో జరిగేది కాదు. దానికోసం నిరంతరం వ్యాయామం చేస్తుండాలి. చెమట చిందించాలి. ఏది పడితే అది తినకుండా నోటిని అదుపులో ఉంచుకోవాలి.మీరు కూడా జిమ్‌కు వెళ్లాలని ఉన్నా వెళ్లలేకపోతున్నారా.. అయితే ఈ చిట్కాలు పాటించారనుకోండి జిమ్‌కు వెళ్లాలన్న ఉత్సాహం రోజూ ఉంటుంది.1. లక్ష్యం ముఖ్యం గురూజీజిమ్‌కు ఎందుకు వెళ్తారు? ఈ ప్రశ్నకు ఒక్కొక్కరు ఒక్కో సమాధానం ఇస్తుంటారు. కొందరు బరువు తగ్గాలని, మరికొందరు పొట్ట తగ్గించాలని, ఇంకొందరు కండలు తిరిగిన బాడీ కావాలని, సిక్స్ ప్యాక్ కోసం, ఒంట్లోని కొవ్వు కరిగించడానికి, ఫిట్‌గా ఉండాలా ఇలా రకరకాల జవాబులు వినిపిస్తాయి.అలాగే మీకేం కావాలో ముందుగా ఒక లక్ష్యాన్ని సెట్ చేసుకోవాలి. బరువు తగ్గడమే మీ లక్ష్యం అనుకుంటే మీరెంత వెయిట్ ఉన్నారు, ఎన్ని కిలోలు తగ్గాలనుకుంటున్నారు, ఎన్ని రోజుల్లో తగ్గాలనుకుంటున్నారో తేల్చుకోవాలి. అయితే ఈ లక్ష్యాలు సాధించే విధంగా ఉండాలి. నెల రోజుల్లో 20 కిలోలు తగ్గాలనుకోవడం అవివేకం అవుతుంది. సహేతుకమైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలి. మీ జిమ్‌లో పర్సనల్ ట్రైనర్ ఉంటే తనతో అన్ని చర్చించాలి. మీ ఆహారపు అలవాట్లు, శరీరాకృతి, ఃఓఎ, చేసే పని ఇలా అన్ని చెబితే.. నెలకు ఎన్ని కిలోలు తగ్గవచ్చో సూచిస్తారు. దానిని లక్ష్యంగా పెట్టుకొని కష్టపడాలి. ఆ లక్ష్యాన్ని చేరుకుంటే వచ్చే ఉత్సాహంతో జిమ్‌ను కంటిన్యూ చేయవచ్చు. చంద్ర నమస్కారాలు చేస్తే ఇట్టే బరువు తగ్గుతారు చంద్ర నమస్కారాలు చేస్తే ఇట్టే బరువు తగ్గుతారు2. శారీరక శ్రమను పనిలో భాగం చేసుకోండివ్యాయామం చేయడానికి టైం లేదనే సాకులు చెప్పడం మానుకోండి. మీరు షిఫ్ట్ తరహా పనుల్లో ఉద్యోగం చేస్తుంటే.. ఉద్యోగానికి ఆటంకం కలగకుండా, వ్యాయామాన్ని చేయడాన్ని అలవాటు చేసుకోవాలి.ఎలివేటర్‌కు బదులు మెట్లు ఎక్కడం, బైక్‌పై కాకుండా కొంత దూరంలో ఉన్న దుకాణాలను నడుచుకుంటూ వెళ్లడం, పిల్లలతో మైదానంలో ఆడుకోవడం, పని మధ్యలో కాసేపు అటు ఇటు నడవడం లాంటి చేస్తుండాలి. మీరు కుక్కలు, పిల్లలు లాంటి పెంచుకుంటే వాటితో పాటు నడకకు వెళ్లవచ్చు. బాడీ బిల్డర్లు ఈ తప్పులు అస్సలే చేయొద్దు3. కాగితంపై రాసుకోండిమీరు బరువు తగ్గాలని ఆశిస్తున్నారా.. శక్తిని పెంచుకోవాలా.. బాగా నిద్రపోవాలా.. దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారంగా జిమ్‌కు వెళ్తున్నారా ఇలా మీ లక్ష్యాలను కాగితంపై రాసుకోండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడటం, లక్ష్యాలను కాగితంపై రాయడం వల్ల వాటి నుండి ప్రేరణ పొందవచ్చు.వ్యాయామ డైరీని నిర్వహించడం కూడా చక్కగా పని చేస్తుంది. మీ ట్రాన్స్‌ఫర్మేషన్ ను రోజూ ఫోటో తీసుకోండి. మీరు వ్యాయామం ప్రారంభించిన రోజు నాటి నుండి మీ శరీరాన్ని ఒక్కో ఫోటో తీస్తూ వెళ్లండి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190